Title Code:T/TG/2024/0625/0392/884

# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 10

సోమవారం, జూన్ 2, 2025

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## 270 ఏళ్ల తర్వాత... మహా కుంభాభిషేకం



తిరువనంతపురం: కేరళలోని ప్రఖ్యాత శ్రీ అనంత పద్మనాభ స్వామి ఆలయం 270 సంవత్సరాల తర్వాత అరుదైన భిమహా కుంభాభిషేక వేడుకలకు సిద్ధమైంది. పురాతనమైన ఈ ఆలయం పునరుద్ధరణ పనులు ఇటీవల పూర్తయ్యాయి. ఈ నెల 8వ తేదీన జరిగే మహా కుంభాభిషేకం ముఖ్య ఉద్దేశం ఆలయ పవిత్రను ప్రతిష్ఠాపించడం, ఆధ్యాత్మిక శక్తిని బలోపేతం చేయడమే అని అధికారులు వివరించారు. ఇలాంటి పవిత్ర క్రతువులు 270 ఏళ్ల తర్వాత ఇప్పుడు జరుగుతున్నాయని చెప్పారు.

# గాజాలో అన్నార్తులపైకి కాల్పులు 31 మంది మృతి

### కాల్పుల నుంచి తప్పించుకునేందుకు జనం పరుగులు

### 170 మందికి పైగా గాయాలు .. ఇజ్రాయెల్‌పై విమర్శల వెల్లువ



రఫా (గాజా స్ట్రిప్): గాజాలో మాటలకందని ఘోరం చోటుచేసుకుంది. అన్నార్తులపై ఇజ్రాయెల్ సైన్యం ఆదివారం విచక్షణారహితంగా కాల్పులకు తెగబడింది. ఐరాస సాయాన్ని కాదని అమెరికా దన్నుతో గాజా లో ఇజ్రాయెల్ స్వయంగా సహాయ కేంద్రాలను మొదలుపెట్టడం తెలిసిందే. వాటినుంచి ఆహారం తెచ్చుకోవడానికి వెళ్తున్న వారిపై తూటాల వర్షం కురిపించింది. ఆ కాల్పుల్లో 31 మంది పాలస్తీనావాసులు బలయ్యారు. కనీసం 170 మందికి పైగానే గాయపడ్డట్టు హమాస్ వర్గాలు వివరించాయి. సహాయ కేంద్రానికి కిలోమీటర్ దూరంలో ఈ దారుణం జరిగినట్టు గాజా ఆరోగ్య శాఖ సిబ్బందితో పాటు ప్రత్యక్ష సాక్షులు కూడా తెలిపారు. దీనిపై అంతర్జాతీయంగా దుమారం రేగుతుండటంతో ఇజ్రాయెల్ తీవ్ర ఇరకాటంలో పడింది. అలాంటి ఉదంతమేదీ ఇప్పటిదాకా తమ దృష్టికి రాలేదని నెతన్యాహు ప్రభుత్వం చెప్పుకొచ్చింది. దీనిపై దర్యాప్తు చేపట్టినట్టు పేర్కొంది.

## ముస్లిం ఓట్ల కోసమే బుజ్జగింపు రాజకీయాలు



**బంగ్లాదేశ్ నుంచి అక్రమ వలసలను ప్రోత్సహిస్తున్నారు**

**బెంగాల్ సీఎం మమతా బెనర్జీపై కేంద్రమంత్రి అమిత్ షా**

కోల్‌కతా: పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీపై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా నిప్పులు చెరిగారు. ముస్లిం ఓటు బ్యాంకు కోసం బుజ్జగింపు రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. కేవలం ముస్లింల ఓట్ల కోసమే ఆపరేషన్ సిందూర్‌ను, వక్ఫ్ సవరణ బిల్లును గుడ్డిగా వ్యతిరేకిస్తున్నారని ధ్వజమెత్తారు. ఆదివారం కోల్‌కతాలో బీజేపీ నేతలు, కార్యకర్తల సమావేశంలో అమిత్ షా ప్రసంగించారు. వచ్చే ఏడాది జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో అధికార తృణమూల్ కాంగ్రెస్ పార్టీని చిత్తుచిత్తుగా ఓడించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. మమతా బెనర్జీ శకం 2026లో ముగుస్తుందని తేల్చిచెప్పారు. ఆపరేషన్ సిందూర్‌ను వ్యతిరేకిస్తున్న ముఖ్యమంత్రికి మహిళలు తగిన గుణపాఠం నేర్పడం ఖాయమని పేర్కొన్నారు. ఉగ్రవాదులను నరేంద్ర మోదీ ప్రభుత్వం అణచివేయడాన్ని మమతా బెనర్జీ భరించలేకపోతున్నారని విమర్శించారు. ఓటు బ్యాంక్‌ను కాపాడుకొనేందుకు ఎంతకైనా దిగజారుతున్నారని ఆక్షేపించారు. పహల్గాంలో జరిగిన ఉగ్రవాద దాడిలో పశ్చిమబెంగాల్ వ్యక్తులు కూడా మరణించారని, అయినప్పటికీ మమతా బెనర్జీ నోరెత్తలేదని తప్పుపట్టారు. వక్ఫ్ సవరణ చట్టానికి వ్యతిరేకంగా బెంగాల్‌లోని ముర్షిదాబాద్‌లో జరిగిన హింసాకాండ వెనుక తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వ హస్త ఉందని అమిత్ షా ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రోత్సాహంతోనే బంగ్లాదేశ్ నుంచి బెంగాల్‌లోకి అక్రమ వలసలు కొనసాగుతున్నాయని చెప్పారు. వసలదార్ల కోసం సరిహద్దులు తెరిచేశారని విమర్శించారు. పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలు కేవలం

(మిగతా 2వ పేజీలో)



## రాష్ట్రంలో ఓ కుటుంబ డ్రామా నడుస్తోంది

**దండుకున్న సొమ్ము పంపకాల్లో గొడవలే ఇందుకు కారణం**

**ఆ డ్రామాలో మనం పాత్రధారులం కావాల్సిన అవసరం లేదు**

**బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టాయి**

**రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే డబుల్ ఇంజన్ సర్కార్ రావాలి: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి**

హైదరాబాద్: రాష్ట్రంలో ఇప్పుడు ఓ కుటుంబ డ్రామా నడుస్తోందని, అధికారంలో ఉన్నప్పుడు దండుకున్న సొమ్మును పంచుకోవడంలో తలెత్తిన గొడవలే ఇందుకు కారణమని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. ఆదివారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన

(మిగతా 2వ పేజీలో)



# అర్హుల లెక్క తేలాకే.. యువ వికాసం

**నేటి మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమం వాయిదా**

**పథకంపై కేబినెట్‌లో చర్చించాక నిర్ణయం**

**ఈ నెల 5న సమావేశం కానున్న రాష్ట్ర మంత్రివర్గం**

**రాజీవ్ యువ వికాసంతో పాటు వివిధ పథకాలపై చర్చించే అవకాశం**

**నేడు రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించాలని నిర్ణయం**

**మంత్రులతో సీఎం రేవంత్‌రెడ్డి సుదీర్ఘ భేటీ**

హైదరాబాద్: రాజీవ్ యువ వికాసం మంజూరు పత్రాల జారీ వాయిదా పడింది. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సోమవారం తొలి రెండు కేటగిరీల వారికి యూనిట్లకు సంబంధించిన మంజూరు పత్రాలు అందజేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన సంగతి తెలిసిందే. అయితే అర్హులందరికీ మంజూరు పత్రాలు ఇచ్చేందుకు కొంత సమయం పడుతుంది కాబట్టి ఈ అంశంపై మంత్రివర్గ సమావేశంలో చర్చించాలని నిర్ణయించారు. ఈ నెల 5న రాష్ట్ర కేబినెట్ భేటీ కానుంది. ఇందులో రాజీవ్ యువ వికాసంతో పాటు రాష్ట్ర ప్రభుత్వ పథకాలు, ఇతర కీలక అంశాలపై చర్చించి నిర్ణయం తీసుకోనున్నారు. ఆదివారం ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ (ఐసీసీసీ)లో రాష్ట్ర మంత్రులతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమావేశం నిర్వహించారు. దాదాపు రెండున్నర గంటల పాటు జరిగిన ఈ సమావేశంలో ఇందిరమ్మ ఇళ్లు, రెవెన్యూ సదస్సులు, రాజీవ్ యువ వికాసం, వానాకాలం పంటల సాగు సన్నద్ధత, ఉద్యోగుల సమస్యలు, క్షేత్రస్థాయిలో పరిస్థితులు, జిల్లాల్లో మంత్రులు చేసిన పరిశీలన, రాష్ట్ర అవతరణ దినోత్సవం నిర్వహణ తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. రాజీవ్ యువ వికాసం పథకానికి ఊహించిన దానికంటే ఎక్కువ స్పందన వచ్చింది. ఈ నేపథ్యంలో..మొత్తం నాలుగు కేటగిరీలకు సంబంధించి ప్రభుత్వానికి అందిన ప్రతి దరఖాస్తును పూర్తిస్థాయిలో పరిశీలించిన తర్వాతే అర్హుల ఎంపిక జరపాలని, ఈ పథకం కింద అనర్హులకు ఎట్టి పరిస్థితుల్లో చోటు దక్కకుండా, అర్హులందరికీ లబ్ధి చేకూరేలా చూడాలని మంత్రులు సూచించారు. క్షేత్రస్థాయిలో కూడా ఈ పథకం కింద వచ్చిన దరఖాస్తుల విషయంలో ఫిర్యాదులు వస్తున్నాయని, కాబట్టి అత్యంత పారదర్శకంగా పరిశీలన జరపాలని ముఖ్యమంత్రిని కోరారు. ఈ నేపథ్యంలోనే దరఖాస్తుల పరిశీలన పూర్తయ్యాకే అర్హుల జాబితాలను ప్రకటించాలని నిర్ణయించారు. సోమవారం తెలంగాణ ఆవిర్భావ వేడుకలు రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని, ఇందుకు జిల్లాల్లో ఏర్పాట్లు పక్కాగా ఉండేలా చూడాలని మంత్రులకు సీఎం సూచించారు.

**క్షేత్రస్థాయి యంత్రాంగాన్ని అప్రమత్తం చేయండి: సీఎం**

రాష్ట్రంలో ధాన్యం కొనుకోలుకు సంబంధించిన అంశాలపై మంత్రులు క్షేత్రస్థాయి పరిస్థితులను సీఎంకు వివరించారు. ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను సమర్ధవంతంగా నిర్వహించేలా చర్యలు తీసుకున్నందుకు మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డిని ఈ సందర్భంగా మంత్రులు అభినందించారు. కాగా ధాన్యం కొనుగోళ్లపై సీఎం జిల్లాల వారీగా సమీక్షించారు. క్షేత్రస్థాయిలో పరిస్థితులతో పాటు

(మిగతా 2వ పేజీలో)



## స్లాట్ బుకింగ్ నేటి నుంచే..

**రాష్ట్రవ్యాప్తంగా అన్ని సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అమలుకు శ్రీకారం**

**రిజిస్ట్రేషన్ల శాఖ వెబ్‌సైట్‌లో ఏఐ చాట్‌బాట్ 'మేధ'సేవలు కూడా..**

**క్రయవిక్రయదారుల సందేహాల నివృత్తి కోసం ప్రత్యేక వాట్సాప్ నంబర్ ఏర్పాటు**

**82476 23578కు వాట్సాప్ చేస్తే కార్యాలయ లొకేషన్, స్లాట్ బుకింగ్ వేళల సమాచారం పొందే వీలు**

**అధికారులతో సమీక్షలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి**

హైదరాబాద్: రాష్ట్రంలోని అన్ని సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో సోమవారం నుంచి స్లాట్ బుకింగ్ విధానం అమల్లోకి రానుంది. స్లాట్‌బుకింగ్‌తోపాటు కృత్రిమ మేధ (ఏఐ) సహకారంతో స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ వెబ్‌సైట్‌లో చాట్‌బాట్ 'మేధ'సేవలు కూడా ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

(మిగతా 2వ పేజీలో)




## ఆపరేషన్ కగార్ పేరుతో నరమేధం

**ప్రజాస్వామ్యాన్ని కాపాడుకొనేందుకు అంతా ఏకం కావాలి**

**రౌండ్ టేబుల్ సమావేశంలో పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్**

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: దేశంలో ప్రజాస్వా మ్యాన్ని కాపాడుకొ నేందుకు లౌకిక శక్తులన్నీ ఏకం కావాల్సిన సమయం ఆసన్నమైందని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. దేశంలో ప్రస్తుతం ఫాసిస్టు పాలన సాగు తోందని విమర్శించారు. మావో యిస్టుల ఏరివేత కోసం కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ కగార్‌ను వెంటనే నిలిపేయాలని డిమాండ్ చేస్తూ ఆదివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో శాంతి చర్చల కమిటీ ఆధ్వర్యంలో రౌండ్ టేబులు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. ఆపరేషన్ కగార్ పేరుతో ఛత్తీస్‌గ ఢ్‌లో నరమేధం కొనసాగిస్తున్నా రని ఆరోపించారు. మావోయిస్టు లు చర్చలకు సిద్ధమని ప్రకటించినా చలించని ప్రధాని మోదీ.. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మొట్టి కాయలు వేయగానే

(మిగతా 2వ పేజీలో)

# ఒక్క రోజే 90 వేల మంది!

**ఆలయ ముఖ మండపంలో శ్రీస్వామి దర్శనం కోసం క్యూలో నిల్చున్న భక్తులు**

**యాదగిరిగుట్ట ఆలయ చరిత్రలోనే రికార్డు స్థాయిలో పోటెత్తిన భక్తజనం**

**వేసవి సెలవులు ముగుస్తుండటంతో భారీగా రాక.. కిక్కిరిసిన క్షేత్రం**

**ధర్మ దర్శనానికి 4 గంటలకుపైగా సమయం.. రూ. 79.51 లక్షల నిత్యాదాయం**

యాదగిరిగుట్ట: ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన యాదగిరిగుట్ట చరిత్రలోనే తొలిసారిగా శ్రీ లక్ష్మీనర్సింహస్వామి ఆలయాన్ని ఆదివారం రికార్డు స్థాయిలో 90 వేల మందికిపైగా భక్తులు దర్శించుకున్నారు. వేసవి సెలవులు ముగుస్తుండటంతో వివిధ ప్రాంతాల నుంచి భక్తులు భారీగా ఆలయానికి తరలిచ్చారు. వేకువజాము నుంచే దైవ దర్శనానికి ఎక్కువ సంఖ్యలో భక్తులు రావడం మొదలవడంతో ఆలయ పరిసరాలు, క్యూలు, ప్రసాద విక్రయశాల, బస్టాండ్, కల్యాణకట్ట, సత్యనారాయణస్వామి వ్రత మండపం, మెట్ల దారి కిక్కిరిసిపోయింది. స్వామి వారి ధర్మ దర్శనానికి 4 గంటలకుపైగా సమయం పట్టగా వీఐపీ దర్శనానికి 2 గంటల సమయం పట్టింది. ఆదివారం రాత్రి ఆలయాన్ని మూసేసే వరకు దర్శనం కోసం క్యూలో భక్తులు నిల్చున్నారు. ఉదయం వేకువజామున 4:30 గంటల నుంచి రాత్రి 7:45 గంటల వరకు 87 వేల మందికిపైగా భక్తులు యాదగిరీశుని దర్శించుకోగా రాత్రి 8 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు సుమారు 3,500 మందికిపైగానే భక్తులు దర్శించుకున్నారు. వివిధ పూజలతో ఆలయానికి నిత్యాదాయం రూ. 79.51 లక్షలు వచ్చినట్లు ఈఓ వెంకట్రావ్ వెల్లడించారు.



# స్లాట్ బుకింగ్ నేటి నుంచే..



అధికారులతో ఆదివారం నిర్వహించిన సమీక్షలో ఆదేశాలు జారీ చేశారు. వాస్తవానికి స్లాట్ బుకింగ్ విధానాన్ని ఇప్పటికే రెండు దశల్లో పైలట్ ప్రాజెక్టు పద్ధతిన అమలు చేశారు. తొలిదశలో ఏప్రిల్ 10 నుంచి 22 మధ్య, రెండో దశలో మే 12 నుంచి 25 దాకా సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్ ద్వారా రిజిస్ట్రేషన్లు జరిగాయి. ఈ విధానం ద్వారా ఇప్పటివరకు 45,191 డాక్యుమెంట్లు రిజిస్టర్ అయ్యాయని.. మాన్యువల్ విధానంతో పోలిస్తే సుమారు 3 వేల వరకు ఎక్కువ రిజిస్ట్రేషన్లు జరిగాయని సమీక్షలో అధికారులు వెల్లడించారు. ఈ నేపథ్యంలో ప్రజలకు సులభతరమైన సేవలను పారదర్శకంగా అందించడమే లక్ష్యంగా సోమవారం నుంచి రాష్ట్రంలోని అన్ని సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్ విధానాన్ని అమలు చేయాలని మంత్రి పొంగులేటి ఆదేశించారు. అయితే స్లాట్ బుకింగ్‌తోపాటు ప్రతి సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో ఐదు మాన్యువల్ రిజిస్ట్రేషన్లు చేసే విధానం కూడా కొనసాగనుంది.

**వాట్సాప్‌లోనే సమాధానాలు**

ఆస్తుల క్రయవిక్రయదారులు స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ వెబ్‌సైట్ ద్వారా నేరుగా సందేహాలు నివృతి చేసుకొనేందుకు 82476 23578 అనే నంబర్‌కు వాట్సాప్‌లో సందేహాలు పంపితే వెంటనే సమాధానాలు వచ్చేలా ఏర్పాట్లు పూర్తయ్యాయి. అలాగే సంబంధిత సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల లొకేషన్, స్లాట్ బుకింగ్ ఖాళీల వివరాలు, అందుబాటులో ఉండే సమయం, డీడ్‌లవారీగా రిజిస్ట్రేషన్ చార్జీలు, మార్కెట్ విలువలను కూడా నేరుగా క్రయవిక్రయదారుల సెల్‌ఫోన్లకు పంపేలా అధికారులు సాఫ్ట్‌వేర్ రూపొందించారు.

**ఐదు వాకిన్ రిజిస్ట్రేషన్లు కూడా..: మంత్రి పొంగులేటి**

సమీక్ష అనంతరం మంత్రి పొంగులేటి మీడియాతో మాట్లాడుతూ క్రయవిక్రయదారుల సమయాన్ని ఆదా చేయడంతోపాటు వారికి అవినీతిరహిత పారదర్శక సేవలందించడమే లక్ష్యంగా స్లాట్ బుకింగ్ విధానాన్ని అమల్లోకి తెచ్చామన్నారు. పైలట్ పద్ధతిలో ఈ విధానం ద్వారా రిజిస్ట్రేషన్లు చేసుకున్న వారిలో 94 శాతం మంది సంతృప్తి వ్యక్తం చేసినందున రాష్ట్రవ్యాప్తంగా స్లాట్ బుకింగ్‌ను అమలు చేస్తున్నామని చెప్పారు. ఈ విధానం అమలు దృష్ట్యా పనిభారం అధికంగా ఉన్న 9 కార్యాలయాల్లో సబ్‌రిజిస్ట్రార్ సహా అదనపు సిబ్బందిని నియమించామని చెప్పారు. ఉదయం 10:30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు (మధ్యాహ్న భోజన సమయంలో మినహా) ప్రజలు స్లాట్ బుకింగ్ చేసుకోవచ్చని.. ప్రతి కార్యాలయంలో రోజుకు 48 స్లాట్‌లు అందుబాటులో ఉంటాయని చెప్పారు. అత్యవసర సందర్భాల్లో నేరుగా రిజిస్ట్రేషన్లు చేసుకోవడానికి వీలుగా సాయంత్రం 5 గంటల నుంచి 5:30 గంటల మధ్య 5 వాకిన్ రిజిస్ట్రేషన్లకు అనుమతినిస్తామన్నారు. స్లాట్ బుకింగ్ విధానాన్ని రాష్ట్రవ్యాప్తంగా అమల్లోకి తెస్తున్నందున ఎలాంటి సాంకేతిక సమస్యలు రాకుండా ముందుజాగ్రత్త చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించామని పొంగులేటి పేర్కొన్నారు.

**త్వరలోనే ఈ%-%ఆధార్..**

రిజిస్ట్రేషన్ ప్రక్రియను వేగవంతం చేసేలా త్వరలోనే రాష్ట్రవ్యాప్తంగా ఈ%-%ఆధార్‌ను కూడా తీసుకొస్తామని.. అక్రమ రిజిస్ట్రేషన్లు జరగకుండా త్వరలోనే డెవలపర్ రిజిస్ట్రేషన్ మాడ్యూల్‌ను అందుబాటులోకి తెస్తామని మంత్రి పొంగులేటి తెలిపారు. లేఅవుట్లవారీగా రిజిస్ట్రేషన్ అయిన ప్లాట్ల వివరాలు ఎరుపు రంగులో కనిపించేలా మాడ్యూల్‌ను రూపొందిస్తున్నామని మంత్రి పొంగులేటి వెల్లడించారు.

# రాష్ట్రంలో ఓ కుటుంబ డ్రామా నడుస్తోంది



పార్టీ వర్క్‌షాప్‌లో ఆయన మాట్లాడుతూ.. అవినీతి, అక్రమాలు చేసి దోచుకున్న ఆస్తుల కోసం జరుగుతున్న గొడవల్లో మనం పాత్రధారులం కావాల్సిన అవసరం లేదన్నారు. బీఆర్‌ఎస్ నేతల అవినీతి, అక్రమాలపై ప్రజలు ఆలోచన చేయాలన్నారు. రాష్ట్రంలో బీజేపీకి ఒక్కసారి అవకాశం ఇవ్వాలని ప్రజలను కోరారు. కేంద్రంలో మూడుసార్లు అధికారంలోకి వచ్చిన ఎన్‌డీఏ ప్రభుత్వం, ప్రధాని మోదీ ఆధ్వర్యంలో మచ్చలేని పాలన సాగిస్తోందన్నారు. మోదీ పాలనపై ఎలాంటి చర్చకైనా తాను సిద్ధమన్నారు. విద్యుత్, ఎరువులు, రైతుల సంక్షేమంపై చర్చకు సిద్ధమా? అని కాంగ్రెస్‌కు సవాలు విసిరారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి దమ్ము, ధైర్యం ఉంటే చర్చకు రావాలన్నారు. రాహుల్ గాంధీకి దేశ చరిత్ర తెలియదని ఎద్దేవా చేశారు. మోదీ పాలనలో సాధించిన విజయాలను ప్రజలకు వివరించాలని పార్టీ నాయకులకు పిలుపునిచ్చారు. కాగా, తెలంగాణ రాష్ట్రాన్ని రక్షించుకోవాల్సిన అవసరం ఉందని, బీఆర్‌ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టాయని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే డబుల్ ఇంజన్ సర్కార్ రావాలని అన్నారు. రాజకీయాలకు అతీతంగా యోగా దినోత్సవాన్ని నిర్వహించాలన్నారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర అవతరణ దిన వేడుకలను ఘనంగా నిర్వహిస్తామన్నారు. బీజేపీ జిల్లా, మండల పార్టీ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగురవేయాలని సూచించారు.

**వర్క్‌షాప్‌కు పలువురు డుమ్మా..**

బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన వర్క్‌షాప్‌కు పలువురు పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపీలు గైర్హాజరయ్యారు. మొత్తం 11 మంది ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేల్లో కేవలం నలుగురు మాత్రమే హాజరయ్యారు. పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్, డీకే అరుణ, ఆర్.కృష్ణయ్య, కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, రఘునందన్‌రావు హాజరయ్యారు. ఎంపీ కె.లక్ష్మణ్ నిజామాబాద్ పర్యటనలో ఉన్నారు. కేంద్ర మంత్రి బండి సంజయ్, ఎంపీలు అర్వింద్, గోడెం నగేశ్ గైర్హాజరయ్యారు.



# స్వేచ్ఛ ఉందని లక్ష్మణ రేఖ దాటొద్దు

**అభిప్రాయాలను అంతర్గతంగానే తెలియజేయాలి**

**టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ మల్లు రవి**

**గాంధీభవన్‌లో బాధ్యతలు స్వీకరించిన కమిటీ**

హైదరాబాద్: కాంగ్రెస్ పార్టీలో మాట్లాడే స్వేచ్ఛ ఉంటుంది కదా అని నేతలెవరూ లక్ష్మణ రేఖ దాటొద్దని టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్, ఎంపీ మల్లు రవి స్పష్టం చేశారు. కాంగ్రెస్ అంటేనే ప్రజాస్వామిక వాతావరణం ఉంటుందని.. పార్టీ నాయకులు ఏదైనా మాట్లాడాలనుకుంటే నాలుగు గోడల మధ్య అభిప్రాయాలను తెలియజేయాలని సూచించారు. టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్‌గా నియమితులైన తర్వాత తొలిసారి ఢిల్లీ నుంచి రాష్ట్రానికి వచ్చిన మల్లు రవి నేరుగా గాంధీ భవన్‌కు వచ్చి అక్కడ మాజీ చైర్మన్ జి.చిన్నారెడ్డి నుంచి బ్యాధ్యతలు స్వీకరించారు. ఆయనతోపాటు కమిటీ సభ్యులు కూడా బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా మల్లు రవి మాట్లాడుతూ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులెవరూ పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడరాదన్నారు. క్రమశిక్షణ గీత దాటకుండా పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం పరిఢవిల్లేలా చూడాలని కోరారు. తాను మూడు సార్లు ఎంపీగా, ఓసారి ఎమ్మెల్యేగా, రెండుసార్లు ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధిగా బాధ్యతలు నిర్వర్తించానని.. పార్టీ క్రమశిక్షణా కమిటీ చైర్మన్ పదవి రావడం తనకు సంతోషాన్ని ఇచ్చిందని చెప్పారు. ఈ అవకాశం ఇచ్చిన ఏఐసీసీ అగ్రనేతలు మల్లికార్జున ఖర్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, మీనాక్షీ నటరాజన్, సీఎం రేవంత్‌రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, సీనియర్ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

**రాష్ట్రంలో సామాజిక న్యాయమే లక్ష్యంగా పాలన**

న్యూఢిల్లీ: రాష్ట్రంలో సామాజిక న్యాయమే లక్ష్యంగా సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో పాలన కొనసాగుతోందని మల్లు రవి తెలిపారు. నీళ్లు, నిధులు, నియామకాల పేరుతో గత ప్రభుత్వాలు దోపిడీ చేశాయని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం సామాజిక న్యాయమే లక్ష్యంగా పలు పథకాలు, కార్యక్రమాలను చేపట్టిందని పేర్కొన్నారు. ఆదివారం ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ, ఏడాదిన్నరకాలంలో తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను వివరించారు. తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ ఆశయాలకు అనుగుణంగా, ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు పలు కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు చెప్పారు.

# ఉత్తరకొరియాగా మార్చొద్దు

**ఇన్‌ఫ్లుయెన్సర్ అరెస్టుపై కంగన విడుదల చేయాలి: డచ్ ఎంపీ**



న్యూఢిల్లీ: సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ షర్మిష్ట పనోలీ అరెస్టును బీజేపీ ఎంపీ కంగనా రనౌత్ తీవ్రంగా తప్పుబట్టారు. ఆపరేషన్ సిందూర్‌పై కొందరు బాలీవుడ్ స్టార్లు ఎందుకు పెదవి విప్పలేదంటూ ఎక్స్‌లో వివాదాస్పద పోస్ట్ చేసినందుకు పనోలీని కోల్‌కతా పోలీసులు అరెస్టు చేయడం, కోర్టు ఆమెకు 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించడం తెలిసిందే. పనోలీ వాడిన భాష అభ్యంతకరమే అయినా అందుకామె క్షమాపణలు చెప్పారని కంగన గుర్తు చేశారు. కనుక ఆమెను విడుదల చేసి దీన్ని ఇంతటితో వదిలేయాలని పశ్చిమబెంగాల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగాక మరింతగా కక్షసాధింపుకు పాల్పడి రాష్ట్రాన్ని ఉత్తరకొరియాగా మార్చొద్దని సూచించారు. నెదర్లాండ్స్ ఎంపీ గ్రీత్ వైల్డర్స్ కూడా పనోలీ అరెస్టును తప్పుబట్టారు. ఇది భావ వ్యక్తీకరణ స్వేచ్ఛకు గొడ్డలిపెట్టని ఆక్షేపించారు. ఆమె తక్షణ విడుదలకు చర్యలు తీసుకోవాలని ప్రధాని నరేంద్ర మోదీకి విజ్ఞప్తి చేశారు.

# ఉత్తమ సేవలకు పోలీస్ పతకాలు

**రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ప్రకటించిన ప్రభుత్వం**

**పోలీసు శాఖకు మొత్తం 625, ఏసీబీకి 22,**

**అగ్నిమాపక శాఖకు 20, టీజీఎస్పీఎఫ్‌కు 19 అవార్డులు**




హైదరాబాద్: అత్యుత్తమ సేవలందిస్తున్న పోలీస్, అగ్ని మాపక శాఖ సిబ్బందికి ప్రభుత్వం రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా పోలీసు సేవా పతకాలు ప్రకటించింది. పోలీసు శాఖలోని వివిధ విభాగాల్లో కలిపి 625 మందికి, ఏసీబీలో 22 మందికి, అగ్నిమాపక శాఖలో 20 మందికి, టీజీఎస్పీఎఫ్‌లో 19 మందికి, విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌లో ఆరుగురికి పతకాలు అందించనుంది. పతక విజేతల పేర్లు, ఆయా విభాగాలవారీగా ఇస్తున్న పతకాల వివరాలతో హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవిగుప్తా ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. మహోన్నత సేవా పతకం సాధించిన వారికి రూ. 40 వేల నగదు పురస్కారం, ఉత్తమ సేవా పతకం పొందిన వారికి రూ. 30 వేల నగదు పురస్కారం, కఠిన సేవా పతకం సాధించిన వారికి రూ. 20 వేల నగదు పురస్కారం, తెలంగాణ సేవా పతకం పొందిన వారికి రూ. 20 వేల నగదు పురస్కారం, తెలంగాణ శౌర్య పతకం పొందిన వారికి రూ. 10 వేల నగదు పురస్కారంతోపాటు ప్రతినెలా రూ. 500 అందించనున్నారు. రాష్ట్రస్థాయిలో ప్రతిష్టాత్మక పోలీస్ పతకం అయిన తెలంగాణ పోలీస్ శౌర్య పతకం 9 మంది గ్రేహౌండ్స్ సిబ్బంది (ఆర్ఎస్సైలు సి.హెచ్. మహేశ్, జి. శోభన్, ఎ. రాకేశ్‌కుమార్, కానిస్టేబుళ్లు జి. వెంకటేశ్, కె. రమేశ్, ఎం. పాపియా నాయక్, ఎం. రవీందర్ సంజయ్, జె. నరేశ్, టి. వెంకటేశ్)కి లభించింది. అలాగే అగ్నిమాపక శాఖలోని హైదరాబాద్ డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ టి. వెంకన్న, సాలార్జంగ్ మ్యూజియం ఫైర్ స్టేషన్ లీడింగ్ ఫైర్‌మన్ మిరాజ్ కరమతుల్లా బేగ్‌కు శౌర్య పతకాలు లభించాయి. ఫైర్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ టి. మహేందర్‌రెడ్డికి మహోన్నత సేవా పతకం లభించింది. అలాగే ఉత్తమ సేవా పతకానికి ముగ్గురు, సేవా పతకానికి 14 మంది ఎంపికయ్యారు.

# ముస్లిం ఓట్ల కోసమే బుజ్జగింపు రాజకీయాలు

రాష్ట్ర భవిష్యత్తుతోనే కాకుండా.. దేశ భద్రతతో ముడిపడి ఉన్నాయని అమిత్ షా స్పష్టంచేశారు. బంగ్లాదేశ్ నుంచి వలసలను ఆపే సత్తా బీజేపీకి మాత్రమే ఉందని తేల్చిచెప్పారు. ఎన్నికల్లో హింసను ఆశ్రయించకుండా డిపాజిట్లు అయినా తెచ్చుకోలగరా? అని మమతా బెనర్జీకి సవాలు విసిరారు. ఇదిలా ఉండగా, అమిత్ షా ఆరోపణలను తృణమూల్ కాంగ్రెస్ పార్టీ ఆదివారం ఖండించింది. సరిహద్దుల రక్షణ కేంద్ర హోంశాఖ పరిధిలోనే ఉంటుందని గుర్తుచేసింది. బంగ్లాదేశ్ నుంచి వలసదార్లు రాకుండా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించింది.

# అర్హుల లెక్క తేలాకే..యువ వికాసం

ప్రభుత్వం తీసుకోవల్సిన చర్యలపై చర్చించారు. వానాకాలం సీజన్ ప్రారంభం కావడం.. రాష్ట్రానికి ముందస్తు రుతుపవనాలతో కలిగే ప్రయోజనాలు, నష్టాలపైనా చర్చించారు. ఈ సీజన్‌కు సంబంధించి పంటల సాగును వేగవంతం చేయాలని, క్షేత్రస్థాయిలో అధికార యంత్రాగాన్ని ఈ దిశగా అప్రమత్తం చేయాలని రేవంత్ చెప్పారు.

**ఆర్థికేతర అంశాలను పరిష్కరిద్దాం!**

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలపై ఇప్పటికే ప్రభుత్వం సీనియర్ అధికారులతో కమిటీ ఏర్పాటు చేయగా.. ఆ కమిటీ మంత్రివర్గ ఉప సంఘానికి నివేదిక సమర్పించింది. ఈ నివేదికలోని ప్రధాన అంశాలను సీఎం రేవంత్‌రెడ్డికి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వివరించారు. ఉద్యోగుల సమస్యల్లో ప్రధానంగా ఆర్థికేతర అంశాలను పరిష్కరిస్తే వారికి కొంతమేర ఊరటగా ఉంటుందని, ఉద్యోగ సంఘాల డిమాండ్ కూడా ఇదేనని భట్టి చెప్పారు. దీంతో ఆర్థికేతర అంశాల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగానే ఉందని, దీనిపై కేబినెట్ సమావేశంలో నిర్ణయం తీసుకుందామని మంత్రులకు సీఎం సూచించినట్లు సమాచారం. రాష్ట్రవ్యాప్తంగా ఇందిరమ్మ ఇళ్ల పథకం పురోగతిపైనా, గ్రామాల వారీగా రెవెన్యూ సదస్సులు, భూభారతి ద్వారా సమస్యల పరిష్కారం తదితర అంశాలపైనా ఈ సమావేశంలో చర్చించారు. రుతుపవనాలతో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున మంత్రులంతా క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలని ముఖ్యమంత్రి సూచించారు.

# ఆపరేషన్ కగార్ పేరుతో నరమేధం

పాకిస్తాన్ ఉగ్రవాదులతో చర్చ లకు సిద్ధమయ్యారని విమర్శించారు. పాకిస్తాన్‌తో కాల్పుల విరమణకు అంగీకరించిన మోదీ ప్రభు త్వం.. సొంత దేశ పౌరులైన మావోయిస్టులతో చర్చలు జరపకుండా మారణహోమం ఎందుకు సృష్టిస్తోందని ప్రశ్నించారు. ప్రభుత్వాలు రాజ్యాంగానికి లోబడి వ్యవహరించాలని అన్నారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చాక రాజ్యాంగ సంస్థలను నిర్వీర్యం చేస్తోందని మహేష్‌కుమార్ గౌడ్ ఆరోపించారు. ఇలాంటి పరిస్థితుల్లో లౌకిక శక్తులు ఏకం కావాలని పిలుపునిచ్చారు.

**ఆదివాసీలపై యుద్ధం ఆపాలి: కోదండరామ్**

ఎన్‌కౌంటర్ల పేరుతో నక్సలైట్లను చంపటం సరికా దని ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరామ్ అన్నారు. ఆదివాసీలపై యుద్ధం ఆపాలని కోరారు. ప్రొఫెసర్ హరగోపాల్ మాట్లాడుతూ.. సమాజంలో శాంతిని కోరుకోవడం సరైనమార్గమని తెలిపారు. ప్రభుత్వ అభివృద్ధి నమూనాలో భాగంగానే మావోయిస్టుల అణిచివేతకు దిగిందని ఆరోపించారు. ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్‌కుమార్ మాట్లాడుతూ.. రాజ్యాంగ వ్యతిరేక చర్యలకు ప్రభుత్వం పాల్పడుతోందని విమర్శించారు. శాంతి చర్చల కమిటీ ప్రతినిధి ప్రొ ఫెసర్ అన్వర్ ఖాన్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కమిటీ చైర్మన్ జస్టిస్ చంద్రకుమార్, ఏఐసీసీ కార్యదర్శి సంపత్‌కుమార్, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ, సీపీఐ నేతలు పద్మ, వేములపల్లి వెంకట రామయ్య, జీవన్‌కుమార్, అన్వేష్, కందిమల్ల ప్రతా ప్‌రెడ్డి, గాదగోని రవి తదితరులు పాల్గొన్నారు.



# వక్ఫ్ సవరణ చట్టాన్ని వెనక్కు తీసుకోవాలి

ధర్నాలో మాట్లాడుతున్న అక్బరుద్దీన్ ఒవైసీ

**ముస్లిం పర్సనల్‌లా బోర్డు సభలో వక్తల డిమాండ్**

**ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంఐఎం నేత అక్బరుద్దీన్ ఒవైసీ**

**భారీ సంఖ్యలో హాజరైన ముస్లింలు**

కవాడిగూడ (హైదరా బాద్): కేంద్ర ప్రభు త్వం ఇటీవల తీసుకు వచ్చిన వక్ఫ్ బోర్డు సవరణ చట్టాన్ని వెంటనే వెనక్కి తీసుకోవా లని పలువురు వక్తలు డిమాండ్ చేశారు. వక్ఫ్ బోర్డు సవరణ చట్టం 2025ని వెనక్కి తీసుకోవాలని ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్‌లా బోర్డు ఆధ్వర్యంలో ఆదివారం ఇందిరాపార్కు వద్ద పెద్ద ఎత్తున ధర్నా, భారీ సభ నిర్వహించారు. ఈ సభలో ముఖ్య అతిథిగా ఎంఐఎం శాసన సభా పక్షనేత అక్బరుద్దీన్ ఒవైసీ, ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్‌లా బోర్డు అధ్యక్షుడు మౌలానా సయిపుల్లా రహమానీ, ఎంఐఎం ఎమ్మెల్యేలు, పర్సనల్‌లా బోర్డు ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అక్బరుద్దీన్ ఒవైసీ మాట్లాడుతూ మత పెద్దలు ఈ ఉద్యమాన్ని ఐక్యంగా ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. దీనికి ఎంఐఎం పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని, అదే విధంగా ముస్లిం సంఘాలు, ప్రజా సంఘాలు, మేధావులు కూడా మద్దతు ఇవ్వాలని కోరారు. పర్సనల్‌లా బోర్డు అధ్యక్షుడు మౌలానా సయిపుల్లా రహమానీ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగానికి విరుద్ధంగా వ్యవహరిస్తోందని, ముస్లింల వ్యక్తిగత హక్కులను కాలరాసే ప్రయత్నం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి దళితులు, ఆదివాసీలు, ముస్లిం మైనార్టీలపై దాడులు పెరిగిపోయాయని ధ్వజమెత్తారు. ఈ నేపథ్యంలో అన్ని వర్గాల ప్రజలు ఏకతాటిపైకి వచ్చి కేంద్ర ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున ముస్లింలు పాల్గొన్నారు.




# షెరిటన్ హొటల్లో వాయిస్ టుడే మొబైల్ యాప్ ఆవిష్కరణ

హైదరాబాద్, మే 1(వాయిస్ టుడే): హైదరాబాద్ నగరంలోని నానక్‌రామ్‌గూడలోని హెూటల్లో వాయిస్ టుడే పత్రిక, న్యూస్ ఛానల్ మొబైల్ యాప్ ఆవిష్కరణ ఛానల్ ఎండి కొత్త లక్ష్మణ్ పటేల్ మరియు ఎస్పీ సుంకరి శ్రీనివాస్, మాజీ టీఎస్పీఎస్సీ సభ్యులు సి విటల్, ఎసిపి సారంగపాణి గ్లోబల్ మున్నూరుకాపు అసోసియేషన్ కన్వీనర్ సంఘాని రజినీకాంత్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్పి సుంకరి శ్రీనివాస్, రిటైర్డ్ జడ్జి మంగరి రాజేందర్ మాట్లాడుతూ వార్తలను ఎప్పటికప్పుడు అందిస్తూ ప్రజలకు మరియు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ అనునిత్యం ప్రత్యక్ష ప్రసారాలను అందిస్తున్న వాయిస్ టుడే యాజమాన్యానికి అభినందనలు తెలిపారు.



## క్యాబ్ డ్రైవర్ల సంక్షేమం కోసం ఎతన వంతు సహాయం అందిస్తా

### కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్

కంటోన్మెంట్, జూన్ 1 (వాయిస్ టుడే ప్రతినిధి): ఓల్డ్ బోయిన్‌పల్లి క్యాబ్ డ్రైవర్స్ అసోసియేషన్ సభ్యులను అన్ని విధాలుగా ఆదుకుంటామని, ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ అన్నారు. ఓల్డ్ బోయిన్ పల్లి లోని క్యాబ్ డ్రైవర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఏ. స్వామి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ప్రత్యేక సమావేశానికి ముఖ్యఅతిథిగా కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ క్యాబ్ డ్రైవర్ల సమస్యలను విని ఇన్సూరెన్స్, సంఘం రిజిస్ట్రేషన్, ఐడి కార్డుల, విద్య, ఆరోగ్యం, వివిధ అన్ని విధాలుగా సహాయపడతానని హామీ ఇచ్చారు. క్యాబ్ డ్రైవర్ల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ ముందుండేలా తనవంతు సాయం చేస్తానని ఆయన అన్నారు. కార్పొరేటర్ అందించిన భరోసాపై యూనియన్ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. కార్పొరేటర్‌కు డ్రైవర్ యూనియన్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది. ఓల్డ్ బోయిన్‌పల్లి క్యాబ్ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షుడు ఏ. స్వామి మాట్లాడుతూ... ప్రతిరోజు డ్రైవర్స్ ఎదుర్కొంటున్న కష్టాలని ప్రతినిత్యం తమకు తోడుగా ఉంటూ అన్ని విధాలుగా తమను ఆదుకుంటున్న, కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ కు డ్రైవర్స్ యూనియన్ తరఫున. ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో క్యాబు డ్రైవర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు వెంకటయ్య, రాము, సెక్రటరీ ఎన్. రాజేష్, క్యాషియర్ జె. రాజేష్, జనరల్ సెక్రటరీ నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.



## ఐటీ ప్రొఫెషనల్స్‌తో గ్లోబల్ మున్నూరుకాపు అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం



హైదరాబాద్, జూన్ 1(వాయిస్ టుడే): తెలంగాణ రాష్ట్రంలో మున్నూరు కాపు లను నేటి యువతను అన్ని రంగాలలో ముందు నిలిపేందుకు ఐక్యతతో ముందుకు రావాల్సిన అవసరం ఉండదని జిఎంఏ కన్వీనర్ మాట్లాడుతూ అమెరికా లో ఆగస్టు 30,31న జరగబోయే మహాసభ ఆత్మీయ సమావేశ ఆహ్వానికి ముఖ్య అతిథులు మాట్లాడుతూ ముఖ్యంగా ఐటీ ఉద్యోగులే కాక అనేక రంగాల్లో ఉన్న మున్నూరు కాపులకు నైపుణ్యాన్ని పెంపొందించుటకు అమెరికా నుండి వచ్చిన పలువురు ప్రతినిధులు మరియు ప్రభుత్వరంగ రాజకీయంగా మా వంతుగా ముందుంటామని అందుకు యువత ముందుకు రావాలని తెలిపారు. గచ్చిబౌలిలోని ఆదివారం శరటం హెూటల్లో ఐటి ప్రొఫెషనల్ తో జిఎంఏ కన్వీనర్ రజనీకాంత్ సంఘాని ఆధ్వర్యంలో ఏదుల కృష్ణ అధ్యక్షతన ఆత్మీయ సమావేశం నిర్వహించరు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా , ఎస్పీ సుంకరి శ్రీనివాస్, మాజీ జడ్జ్ మంగరి రాజేందర్, మాజీ టిఎస్పిఎస్సి సభ్యులు సి,విటల్,ఏసిపి సారంగపాణి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు మాట్లాడుతూ ముఖ్యంగా ఐటీ ఉద్యోగులే కాక అనేక రంగాల్లో ఉన్న మున్నూరు కాపులకు నైపుణ్యాన్ని పెంపొందించుటకు అమెరికా నుండి వచ్చిన ప్రతినిధులు మరియు ప్రభుత్వరంగ రాజకీయంగా మా వంతుగా ముందుంటామని యువత ముందుకు రావాలని తెలిపారు.




# తెలంగాణ ఉద్యమకారులకు మంత్రి పదవి ఇవ్వాలి: డాక్టర్ పిడమర్తి రవి



లకిడికపూల్ : జూన్ 01 ( వాయిస్ టుడే ): తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా పనిచేసి తెలంగాణ రాష్ట్ర సాధన కోసం నిర్విరామంగా కృషి చేసినటువంటి ఉద్యమకారులకు మంత్రి పదవి ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి డాక్టర్ పిడమర్తి రవి విజ్ఞప్తి చేశారు. పిడమర్తి రవి ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమకారుల రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పిడమర్తి రవి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల డిక్లేషన్ చెప్పినటువంటి ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం అన్నారు. అదేవిధంగా ఉద్యమకారులకు పెన్షన్ కూడా ఇవ్వాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. దేశంలో వర్గీకరణ చేసిన కాంగ్రెస్, తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ రెండు పెద్ద సమస్యలను పరిష్కారం చేసింది సోనియా గాంధీ రాహుల్ గాంధీ తెలంగాణ రాష్ట్రంలో మాదిగలకు 9% రిజర్వేషన్ కల్పించింది రేవంత్ రెడ్డి గారు మాదిగ సమాజం తెలంగాణ సమాజం ఈ రెండు విషయాలను ఎప్పటికీ మర్చిపోలేని సందర్భంగా తెలియజేస్తాము. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో వందలాది మంది ఉద్యమకారులు పాల్గొన్నారు కెసిఆర్ కుటుంబం మాత్రమే పాల్గొన్నట్లు క్రియేట్ చేశారని కెసిఆర్ కుటుంబాన్ని తీరితే తెలంగాణ ఉద్యమకారులను తిట్టినట్లు ప్రచారం చేస్తున్నారని అది సరైనది కాదని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో కేసీఆర్ కుటుంబ పాత్ర చాలా తక్కువ అని అన్నారు. తెలంగాణ ఉద్యమకారుల సంఘం రాష్ట్రవ్యాప్తంగా బలోపేతం చేసి ఉద్యమకారులను ఏకం చేస్తామని సందర్భంగా ఉద్యమకారుడైన అద్దంకి దయాకర్ కు మంత్రి పదవి ఇస్తే తెలంగాణ ఉద్యమకారులు స్వాగతిస్తారని సందర్భంగా తెలియజేస్తున్నాను వివేక్ కంటే అద్దంకి దయాకర్ బెటర్ ఆప్షన్ అని రాష్ట్ర ప్రభుత్వం తెలియజేస్తున్నాను ఈరోజు తెలంగాణ రాష్ట్రంలో అతిపెద్ద కులమైన మాదిగ ముదిరాజ్ యాదవ్ ముస్లిం లంబాడి కులాలకు మంత్రి పదవి ఇస్తే రానున్న రోజులలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందని తెలియజేస్తున్న మోచి, దాసరి లాంటి చిన్న కులాలకు మంత్రి పదవులు ఇవ్వడానికి స్వాగతిస్తూ పెద్ద కులాలను కూడా గౌరవించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం. కెసిఆర్ కుటుంబం మాత్రమే బాగుపడి ఉద్యమకారులను విశ్వరించిందని అసెంబ్లీకి రాకుండా ఏడు కోట్ల రూపాయలు లెక్క చెప్పకుండా లెక్క చెప్పకుండా కెసిఆర్ పామోదులు పడుకున్నాడని తెలియజేస్తున్నాం కవిత లేక కేవలం కుటుంబ రాజకీయాలే కారణమని సందర్భంగా తెలియజేస్తున్న కెసిఆర్ ఉద్యమకారులను విస్మరించి తన కుటుంబానికే పెద్ద పీట వేశాడని కొడుకు అల్లుడు బిడ్డకు మాత్రమే పదవులు ఇచ్చి ఉద్యమకారులను దూరం చేసుకున్నారని అందుకోసమే ప్రజలు కేసీఆర్ని ఎన్నికల వడగొట్టారని తెలియజేస్తున్నాను ప్రతి జిల్లా ప్రతి నియోజకవర్గం మండల స్థాయి వారికి ఉద్యమకారుల సంఘాన్ని నిర్మాణం చేసి ఉద్యమకారులక్షాలని నెరవేర్చడానికి వివిధ విచ్చేస్తామని తెలియజేస్తున్న ఈ కార్యక్రమంలో రహీం, స్టాలిన్,గుడిపల్లి రవి, డాక్టర్ మీసాల మల్లేశం, బోరెల్లి సురేష్, ఎండల ప్రదీప్,నక్క మహేష్ ,జనగాం దయాకర్ అనడం సురేష్, వెంకటేష్ గౌడ్ , మీసాల మహేష్ గుర్రం కోటేష్, ముక్కెర్ల కార్తీక్,పాల్గొన్నారు.



## సర్దార్ కుటుంబానికి పరామర్శించిన కార్పొరేటర్ దీదీప్య

జూబ్లీహిల్స్ జూన్ 1 ఆదివారం (వాయిస్ టుడే ) బోరబండ కి చెందిన టి ఆర్ ఎస్ మైనార్టీ అధ్యక్షుడు మహమ్మద్ సర్దార్..ఇటీవలే 28వ తేదీ బుధవారం రోజు నా తన ఇంటి పైనుండి దూకి ప్రాణాలు కోల్పోయాడు..బోరబండ కార్పొరేటర్ బాబా ఫసిఉద్దీన్ ఇస్తున్న వేధింపులకు తట్టుకోలేక బిల్డింగ్ పై నుండి దూకి తన ప్రాణాలు కోల్పోయాడని కుటుంబ సభ్యులు ఆరోపించారు. ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ఆదేశాల మేరకు . వారి కుటుంబానికి పరామర్శించడానికి వచ్చిన వెంగల్ రావు నగర్ కార్పొరేటర్ దేదీప్య మరియు టిఆర్ఎస్ కార్యకర్తలు.. వారి కుటుంబానికి న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చిన కార్పొరేటర్..పాల్గున్నవార్లు.విజయ్ ముదిరాజ్.. శ్యామ్ ముదిరాజ్. వేణు. ఆంజనేయులు యాదవ్.. సత్యనారాయణ. ఆఫ్సార్. మహబూబ్.. సమ్మద. షానవాస్. రాశాద్. శ్రీకాంత్. ఇతరులు పాల్గున్నారు




## యాదాద్రి లో భక్తుల కిటకిట

వాయిస్ టుడే/యాదగిరిగుట్ట: యాదాద్రి పుణ్యక్షేత్రమైన యాదగిరిగుట్టభక్తుల రద్దీ పెరిగింది సర్వదర్శము 150 క్యూ లైన్ అధిక సంఖ్య లో భక్తులు స్వామివారి దర్శించుకోవడం జరిగింది. అభిషేకాలు. అర్చన భక్తులు అధిక సంఖ్యలో రద్దీపెరగడం జరిగింది. శ్రీ యాదాద్రి కొండపైన సెలవులు ముగుస్తున్న తరుణంలో యాదాద్రి కి భక్తుల రద్దీ పెరిగింది ఈ రోజు స్వామి వారిని సుమారు 87000 ల మందికి పైగా భక్తులు శ్రీ స్వామి వారిని సందర్శించుకున్నారు. అర్చన తదుపరి ఇంకనూ 3000ల మంది భక్తులు దర్శించుకొనెధరని అంచనా శ్రీ లక్ష్మి నర్సింహస్వామి దర్శించుకుని యాదాద్రి అందాల కనువిందై పరవశించి పోయిన భక్తులు.



## శ్రీశ్రీశ్రీ రేణుకా ఎల్లమ్మ అమ్మవారి 12వ వార్షికోత్సవం

అంబర్ పేట, జూన్ 1 (వాయిస్ టూ డే): అంబర్పేట్ డివిజన్ ప్రేమనగర్ లో శ్రీమతి ఎడ్ల సులోచన మరియు వారి కుటుంబ సభ్యులు ఏర్పాటుచేసిన శ్రీశ్రీశ్రీ రేణుకా ఎల్లమ్మ అమ్మవారి 12వ వార్షికోత్సవం ఉత్సవ సందర్భంగా చండీ హెూమం ఎల్లమ్మ వారి కళ్యాణ మహెూత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ మహెూత్సవంలో యశ్వంత్,తిరుపతి గుప్తా,సాయి పాల్గొన్నారు.

## నెల చివరి వరకు రేషన్ బియ్యం ఇస్తాం..



సికింద్రాబాద్, జూన్ 1 (వాయిస్ టుడే ప్రతినిధి): అంబర్ పేట్ నియోజక వర్గం ప్రజలకు రేషన్ షాపులోని బియ్యాన్ని ఈ నెల చివరి వరకు (జూన్ 30) తేదీ వరకు ఇవ్వనున్నట్టు రేషన్ షాప్ డీలర్ మూర్తి పేర్కొన్నారు. బియ్యం తీసుకునే ప్రజలు తమ పనులను మానుకొని ఉండకుండా పనులను పూర్తి చేసుకొని నెల చివరి లోపు తీసుకోవాలని అన్నారు.. దీనికి స్థానిక ప్రజలు సహకరించాలని, అలాగే ఎవరు అధైర్య పడొద్దని తెలిపారు.

# ఎంపీ గా ఏడాది కాలంపాలన పూర్తయిన ఈటలకు ఘనమైన సన్మానం

## బొల్లారంలో బిజెపి నాయకులు ఏర్పాటు చేసిన అభినందన సభకు హాజరైన ఈటల

కంటోన్మెంట్: జూన్ 1 (వాయిస్ టుడే): కంటోన్మెంట్లో మల్కాజ్గిరి ఎంపీగాసంవత్సర కాలం పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా కంటోన్మెంట్ బోర్డు పరిధిలోని బొల్లారం లో బిజెపి సీనియర్ నాయకులు ఏర్పాటు చేసిన అభినందన సభలో పాల్గొన్న ఈటల రాజేందర్.ఈ సందర్భంగామాట్లాడుతూ.,, గంటన్నర పాటు ఊరేగింపు చేసి ఇంత గొప్ప సన్మానం చేసి మరోసారి మల్కాజిగిరి ప్రజానీకానికి గొప్ప స్ఫూర్తినిచ్చిన బొల్లారం కార్యకర్తలకు, నాయకులకు.. కంటోన్మెంట్ నాయకులకు, కార్యకర్తలకు శిరస్సు వంచి నమస్కారాలు తెలియజేశారు .

సంవత్సర కాలంగా నన్ను మీరు దగ్గర నుండి చూస్తున్నారు అంతకుముందు ఎమ్మెల్యేగా, ఆర్థిక మంత్రిగా, ఆరోగ్య మంత్రిగా రాజేంద్ర అన్న ఉండేవాడు అని చర్చించుకునేది, సంవత్సర కాలంగా మీకు మాకు ప్రత్యక్షంగా కలుసుకొని పని చేసుకునే అదృష్టం ఈ సంవత్సర కాలంలో దొరికింది. ఈ సంవత్సర కాలంలో మీరిచ్చిన స్ఫూర్తి మద్దతు చిరస్థాయిగా మీ గుండెల్లో ఒక గొప్ప స్థానాన్న సంపాదించినట్టుగా నేను భావిస్తున్నాను.ఆనాడు మీ దగ్గరకు వస్తే తెలిసిన వాళ్ళు, తెలియని వారు, చూసినవారు చూడని వారు.. ఏ ఇంటికి ఆ ఇల్లు, ఏ బస్తీకి ఆ బస్తీ నిండు మనసుతో ఆశీర్వదించి ఇంత గొప్ప విజయాన్ని కట్టబెట్టారు. నాలుగు లక్షల మెజారిటీతో గొప్ప ఆధిక్యాన్ని ఇచ్చి నా భుజాల మీద గొప్ప భారాన్ని పెట్టినట్టుగా నేను భావిస్తున్నాను. ఎన్ని సేవలు చేసిన, ఎంత కష్టపడ్డా మీ రుణం తీర్చుకుంటా అని నేను భావించట్లేదు కానీ ఉన్నంతలో మీకు సేవ చేసే భాగ్యం దక్కినందుకు



గర్వపడుతున్నాను. నా 20 ఏళ్ల రాజకీయంలో నో అనే పదం రాలేదు.హైదరాబాద్ కు నల్ల చట్టం వచ్చి కళ్ళముందే ఇల్లు కూలగొడతా ఉంటే ప్రజలను నిరాశ్రయులను చేస్తా ఉంటే మల్కాజ్గిరి ప్రజల అండతోనే హైడ్రా దుర్మార్గాలను ఆపగలిగాము. అని అన్నారు. మూసి పక్కన పేదల ఇల్లు కూల్చిన నాడు, బ్యూటిఫికేషన్ పేరుతో ప్రజలు ఇబ్బంది పెడుతున్న నాడు ఇదే మల్కాజిగిరి ప్రజల అండతోటి పేద ప్రజల ఇల్లు కూలగొడితే ఖబర్దార్ అని చెప్పి హెచ్చరించి ప్రభుత్వం మెడలు వంచింది కూడా మీరు ఇచ్చిన విజయంతోనే సాధ్యమైంది . రాబోయే కాలంలో కూడా మీరు మేము కలిసి ప్రజల సహకారంతో మరింత గొప్పగా నియోజకవర్గాన్ని తీర్చిదిద్దడంలో మీ బిడ్డగా నేను ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. మీరు చేసిన ఈ సన్మానానికి పొంగిపోవడం కంటే బాధ్యత మరింత పెంచిందని భావిస్తున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ నుండి పోటీచేసిన వంశతిలక్, కార్పొరేటర్ కొంతం దీపిక, కంటోన్మెంట్ బోర్డు మెంబర్ నర్మదా మల్లికార్జున్, కిరణ్, శ్రీకాంత్, కిట్టు, ధనుంజయ చారి, కమలేష్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, వివిధ సంఘాల, కాలనీల అసోసియేషన్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## వినాయక్ నగర్‌లో నూతన అబ్జర్వేషన్ అండ్ డెవలప్మెంట్ కమిటీ ఏర్పాటు

జూబ్లీహిల్స్, జూన్ 1 (వాయిస్ టుడే): రహేమత్ నగర్ డివిజన్ శ్రీ వినాయక్ నగర్ వికర్ సెక్షన్ వెల్ఫర్ అసోసియేషన్ అబ్జర్వేషన్ అండ్ డెవలప్మెంట్ కమిటీ ఆధ్వర్యంలో బస్తీ సర్వసభ్య సమావేశం.ఏర్పాటు..వినాయక నగర్ బస్తి పెద్దలు సమక్షంలో తీర్మానం చేయడం జరిగిందన్నారు.. వారు మాట్లాడుతూ తీర్మాన పత్రంను కొంతమంది బస్తీ సభ్యులు గాని నాయకులు. అధ్యక్షులు ఈ తీర్మానాన్ని పాటించకపోవడం వలన నేడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా రిజిస్ట్రేషన్ చేయించడం జరిగిందన్నారు.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఆమోదించడం జరిగింది.ఈ రిజిస్ట్రేషన్ కమిటీ ద్వారా అభివృద్ధి కార్యక్రమములు మరియు బస్తి యొక్క శాంతి భద్రతల సమస్యలు మరియు బస్తీ యొక్క సాధారణ ఎన్నికల ద్వారా ప్రజల ద్వారా) ఎన్నుకున్నటు వంటి అధ్యక్షుడు మరియు కమిటీకీ అభివృద్ధి కార్యక్రమాలకు ఇతర అతరా సమస్యలకు ఈ యొక్క కమిటీ చట్టబద్ధంగా సహకరించబడును అని తెలుప్యారు.. ప్రెసిడెంట్ ఏ మాణిక్యం.. వైస్ ప్రెసిడెంట్.. కేశవులు. శ్రీను.. సయ్యద్ అలీ.. జనరల్ సెక్రటరీ ఎం డానియల్.. వర్కింగ్ ప్రెసిడెంట్ బి సురేష్. ట్రెజరర్..వీ డేవిడ్.. జాయింట్ సెక్రెటరీ టి రాజు.. ఆనంద్.. మహేష్ యాదవ్.. లింగరాజు.. ఎమ్ అమృత్. ఇతరులు పాల్గొన్నారు



## శ్రీ రేణుక ఎల్లమ్మ కళ్యాణంలో పాల్గొన్న జంపన ప్రతాప్

కంటోన్మెంట్: జూన్ 1 (వాయిస్ టుడే ప్రతినిధి): కంటోన్మెంట్ న్యూ బోయినపల్లి సంజీవయ్య నగర్ కాలనీ లోని శ్రీ రేణుక దేవి ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవం ను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఈ రోజు ఘనంగా నిర్వహించారు. కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భముగా ప్రత్యేక పూజలతోపాటు అమ్మవారి కళ్యాణ మహోత్సవమ్ లో పాల్గొని అమ్మవారి ఆశీర్వాదాలు పొంది తీర్థప్రసాదాలు స్వీకరించారు . ఈ కార్యక్రమంలో శాందార్గిరి కుటుంబసభ్యులు శ్రీను అరుణ. దుర్గయ్య వరప్రసాద్. రవి.కిరణ్. పవన్. సాయి తేజ తదితరులు పాల్గొన్నారు.




## మావోయిస్టులు చర్చలు అంటుంటే... కేంద్ర కాల్చి చంపుతామంటుంది...

### ప్రొఫెసర్ జి. హరగోపాల్...

ముషీరాబాద్, జూన్ 01 (వాయిస్ టుడే ప్రతి నిధి): మావోయిస్టులు చర్చలు అంటుంటే చంపి తీరుతాం అని కేంద్ర ప్రభుత్వం మాట్లాడటం ఆశ్చర్యం కలిగిస్తోందనీ ప్రొఫెసర్ జి. హరగోపాల్ అన్నారు. ఆదివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రం లో పూర్వ విప్లవ విద్యార్థుల వేదిక ఆధ్వర్యంలో గుండెకోట్ అటవీ ప్రాంతం లో ఇటీవల జరిగిన ఎన్ కౌంటర్ లో మృతి చెందిన వారి సంస్మరణ లో భాగంగా సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సదస్సు లో ప్రొఫెసర్ హరగోపాల్, వీక్షణం సంపాదకులు ఎన్. వేణుగోపాల్, భారత్ బచావో నాయకులు డాక్టర్ ఎమ్ ఎఫ్ గోపినాథ్ , విరసం నాయకుడు పాణి, సి ఎల్ సి నాయకుడు లక్ష్మణ్ లు పాల్గొని మాట్లాడారు. గత కొంతకాలంగా పాలకులు అనుసరిస్తున్న విధానాలతో దేశం ఒక విచిత్రమైన సంక్షోభం లోకి నెట్టబడిందని, ప్రస్తుతం చరిత్ర వేగంగా మారిపోతున్నదనీ, ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని వక్తలు అభిప్రాయపడ్డారు. ఈ పరిస్థితి లో ప్రజలు ప్రజా సంఘాలు హక్కుల సంఘాలు శాంతి చర్చలు జరగాలని కోరుతుంటే ప్రభుత్వం అణచివేతనే నమ్ముకుంటున్నదన్నారు. అదేమిటని ప్రశ్నిస్తున్న వారిని నిర్మూలిస్తామంటున్న కేంద్ర ప్రభుత్వ వ్యవహార శైలిని ప్రతిఒక్కరు ఖండించాలని చెప్పారు. ఒకవైపు విప్లవ పార్టీ చర్చలకు సిద్ధమని కాల్పులు విరమణ పాటిస్తామని ప్రకటించినా ప్రభుత్వం మాత్రం తుపాకీతోనే పరిష్కరిస్తామనడం అమానవీయమన్నారు. ఆపరేషన్ కగార్ పేరుతో జరుగుతున్న హింస కొనసాగరాదని అన్నారు.

గుండె కోట్ బూటకపు ఎన్ కౌంటర్ లో మృతుల శవాలను బంధువులకు అప్పగించడానికి అంగీకరించకపోవడమే కాదు కర్మ కాండ జరుపుకోడానికి కూడా ఆంక్షలు పెట్టడం ఎంత దుర్మార్గమో అర్థం చేసుకోవాలన్నారు. అటవీ ప్రాంతాల్లో సంపద కార్పొరేట్లకు కట్టబెట్టడం కోసం ఆదివాసులకు అండగా నిలబడుతున్న ఆదివాసులకే కాదు సమస్యల్లో ఉన్న ప్రతి ఒక్కరి తరపున పోరాడుతున్న మావోయిస్టులను నిర్మూలించడం తన లక్ష్యం గా కేంద్రం ప్రకటించడం రాజ్యాంగ స్ఫూర్తి ని కాలరాయడమేనన్నారు. ఇది మావోయిస్టుల సమస్య కాదు ఆదివాసీ లది, ప్రజలది, ప్రజల కోసం ఆదివాసుల క్షేమం కోసం శాంతి చర్చలు జరగాలని సమాజం కోరుతున్నదని చెప్పారు. సమాజ భవిష్యత్తు కోసం శాంతి చర్చలు జరగాలి, శాంతి నెలకొనాలనీ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆత్రం భుజంగరావు, బురం ఎన్ రవి, పాణి, ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి, అభినవ్ తదితరులు పాల్గొన్నారు.




## అక్షరం అన్నివేళలా ముందు భాగానుండాలి...

సికింద్రాబాద్, జూన్ 01 (వాయిస్ టుడే ప్రతినిధి): అక్షరం అన్నివేళలా ముందు భాగానుండాలనీ పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. ఆదివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో అక్షరం ఆవిర్భావం సభ నిర్వహించారు. అక్షరం ప్రతినిధులు చెవ్వ ఘుపతిరావు, శివలింగం, తిరుపతి,మమత తదితరులు పాల్గొని మాట్లాడారు. అక్షరం ప్రధానంగా అనగారిన వర్గాల ప్రజల పిల్లల అభ్యున్నతి కోసం పాటు పడుతూ ఆ పిల్లలను విజ్ఞాన వంతులుగా తీర్చి దిద్దడంలో అక్షరం అన్నివేళలా ముందు భాగన ఉండాలని అక్షరం ఆవిర్భావ సభకు వచ్చిన వివిధ ఎన్జీవో మిత్రులు సూచించారు. అక్షరం మును ముందు చేసే కార్యక్రమాలలో ఎన్జీవో మిత్రుల సహాయ సహకారాలు పూర్తిగా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో అక్షరం వ్యవస్థాపక అధ్యక్షులు యం.ఆంజనేయులు, వేంకట రెడ్డి, వందన, అంబిక, జనార్దన్, మురళి, జయ, వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## ఎస్సీ, ఎస్టీల అభ్యున్నతే ముఖ్య లక్ష్యం...

### ఎస్బిఐ ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు సూర్యం...

సికింద్రాబాద్, జూన్ 01 (వాయిస్ టుడే ప్రతినిధి): ఎస్సీ ఎస్టీల అభ్యున్నతే మా ముఖ్య లక్ష్యం అని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎస్సీ ఎస్టీ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు సూర్యం, జనరల్ సెక్రెటరీ భార్గవ్ కుమార్ లు తెలిపారు. ఆదివారం బాగ్లింగంపల్లిలోని ఆర్టీసీ కళాభవన్ లో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎస్సీ ఎస్టీ అసోసియేషన్ జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి స్టేట్ బ్యాంకు ఎస్సీ ఎస్టీ ఉద్యోగులు హాజరయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు సూర్యం, భార్గవ్ కుమారులు మాట్లాడుతూ. ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి ఎస్సీ ఎస్టీ స్టేట్ బ్యాంక్ ఉద్యోగులందరం జనరల్ బాడీ సమావేశం నిర్వహించుకుంటామన్నారు. ఈ సమావేశంలో ఉద్యోగులకు ఎదురైన సమస్యలు గురించి ప్రత్యేకంగా చర్చిస్తామని తెలిపారు. బ్యాంకుల్లో దాదాపు 3800 మంది ఎస్సీ ఎస్టీ ఉద్యోగులు విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. వారికి సంస్థ నుంచి రావలసిన బెనిఫిట్స్ ఇతర సమస్యలు ఎప్పటికప్పుడు బ్యాంకుల యజమాన్యంతో సామరస్యంగా చర్చిస్తూ వారికి రావలసిన సదుపాయాలను సమస్యలను పరిష్కరిస్తున్నామన్నారు. దాదాపు 15 సంవత్సరాలుగా ఈ సేవలు కొనసాగుతున్నాయని ఎటువంటి ఎన్నికలు లేకుండా మా యొక్క నాయకత్వాన్ని ప్రతి ఒక్కరు కోరుకుంటూ ఏకగ్రీవంగా అధ్యక్ష కార్యదర్శులుగా మరోమారు ఎన్నుకున్నారని తెలిపారు. ఉద్యోగస్తులు అందరికీ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. సంస్థ ద్వారా అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్తామని ప్రతి పేద విద్యార్థులను ఆదుకోవడానికి ఆర్థిక సహకారం అందజేస్తున్నామన్నారు. ఉన్నత చదువులు చదివే విద్యార్థులకు లాప్‌టాప్‌లు వికలాంగులకు సహాయ సహకారాలు చేస్తూ ముందుకు వెళు తున్నామన్నారు. ఈ సమావేశానికి హైదరాబాద్ సర్కిల్ డీజీఎం సీడీవో పంకజ్ ప్రియదర్శి, డీజీఎం సికింద్రాబాద్ కుమార్ రోహిత్, సైబరాబాద్ జితేందర్ కుమార్, తదితర ఉన్నత స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## సంతాప సభ గా మారిన ఆత్మీయ సమ్మేళన సభ



సికింద్రాబాద్, జూన్ 01 (వాయిస్ టుడే ప్రతినిధి): చిన్ననాటి స్నేహితులు ఎన్నో సంవత్సరాల తర్వాత కలుసుకుని, గత సంగతులు నెమర వేసుకుని ఆత్మీయంగా కలుసుకునే సభ కాస్త సంతాప సభగా మారి స్నేహితులందరికీ బాధను కలిగించి, దుఃఖాన్ని కలిగించిన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది.దోమలగూడలోని ప్రభుత్వ వ్యాయామ విద్యా కళాశాల (1991) పూర్వ విద్యార్థుల సమ్మేళనం దోమలగూడ ప్రభుత్వ వ్యాయామ విద్యా కళాశాలలో ఆనందంగా నిర్వహించుకుంటున్న సమయంలో ఈ సమ్మేళనానికి విచ్చేస్తున్న కరీంనగర్ జిల్లా పెద్దపల్లి కి చెందిన వ్యాయామ విద్యా ఉపాధ్యాయుడు కడారి రవికుమార్ (57) సిద్దిపేట సమీపంలోని కొమురవెల్లి లో జరిగిన రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందారు. ఈ సమ్మేళనానికి ఆంధ్ర. తెలంగాణ నుంచి 70 మంది పైగా వ్యాయామ విద్యా ఉపాధ్యాయులు హాజరయ్యారు. ఈ సమ్మేళనం కాస్త రవికుమార్ సంతాప సభగా మారింది. తమతో చదువుకున్న పూర్వ విద్యార్థి రవికుమార్ అకాల మృతి పట్ల వారు తీవ్ర విచారణ వ్యక్తం చేశారు. దాదాపు 34 సంవత్సరాల తర్వాత ఆయన స్నేహితులు విషాదంలో మునిగిపోయారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా రవికుమార్ వ్యవహరిస్తున్నారు. కరీంనగర్ జిల్లా వాయమ విద్య ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడిగా జిల్లా క్రీడల సమాఖ్య నిర్వహణ కార్యదర్శిగా ఆయన చేసిన సేవలను ఈ సందర్భంగా వారు కొనియాడారు. రవికుమార్ అకాల మరణం పట్ల తెలంగాణ రాష్ట్ర అథ్లెటిక్స్ అసోసియేషన్ కోశాధికారి. ఓయూ ప్రొఫెసర్ రాజేష్ కుమార్. తెలంగాణ జూనియర్ కాలేజ్ ఫిజికల్ డైరెక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ బి. లక్ష్మయ్య, రాష్ట్ర ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఫిజికల్ డైరెక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్స్ సోమన్న. ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎ .బాలరాజ్, ఉపాధ్యక్షులు డాక్టర్ జగన్మోహన్ సిద్ధ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.



## పాడి రైతుల శ్రేయస్సు వినియోగదారుల ఆరోగ్యంకి విజయ తెలంగాణను మరింత బలోపేతం చేయాలి

### విజయ తెలంగాణ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి

సికింద్రాబాద్, జూన్ 01 (వాయిస్ టుడే ప్రతినిధి): నైపుణ్యత తో పనిచేస్తూ పాడి రైతుల శ్రేయస్సు, వినియోగదారుల ఆరోగ్యం కోసం పాడి పరిశ్రమలోని ఉద్యోగులు విజయ తెలంగాణను మరింత బలోపేతం చేయాలని విజయ తెలంగాణ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి చెప్పారు. 25 వ అంతర్జాతీయ పాల దినోత్సవాన్ని ఆదివారం తార్నాక లోని విజయ డైరీలో ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా సంస్థ ఎండి చంద్రశేఖర్ రెడ్డి తో కలిసి అంతర్జాతీయ సహకార సం. సందర్భంగా సెల్ఫీ స్టాండ్ ప్రారంభించారు. తదుపరి సమాఖ్య ద్వారా తయారైన డీటీఎం పెరుగు, శుభోదయం చిన్న నెయ్యి ప్యాకెట్లను మార్కెట్లోకి విడుదల చేశారు. అనంతరం ఎల్బీనగర్ లోని అనాధ విద్యార్థి గృహంలో పిల్లలకు విజయ పాల ఉత్పత్తులు అందజేశారు. సమాఖ్య ఎండి మాట్లాడుతూ విద్యార్థి గృహంలోని పిల్లలు మరింతగా క్రమశిక్షణతో ప్రయోజకులు కావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థి గృహ నిర్వాహకులు మార్గం రాజేష్ ని అమిత్ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో జిఎం లు మల్లయ్య, కవిత, మల్లికార్జున్, మధుసూదన్, ఇండియన్ డైరీ అసోసియేషన్ ప్రతినిధులు కృష్ణారెడ్డి, సుజిత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన సమయం ఆసన్నమైంది...

## టీపిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్



సికింద్రాబాద్, జూన్ 01 (వాయిస్ టుడే ప్రతినిధి): ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన సమయం ఆసన్న మైందనీ టీపిసిసి అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. ఆదివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో శాంతి చర్చల పీస్ డైలాగ్ కమిటీ ఆధ్వర్యంలో వామపక్ష విప్లవ పార్టీ, మానవ హక్కుల ప్రజా సంఘాలతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం, కాంగ్రెస్ నాయకులు సంపత్ కుమార్, జస్టిస్ చంద్రకుమార్ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ప్రస్తుతం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధంగా ఫాసిస్టు శైలిలో పాలన సాగుతోందన్నారు. ఆపరేషన్ కగార్ పేరుతో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన చర్యలను ముక్త కంఠంతో ఖండిస్తున్నామన్నారు. ఇది శాంతి, రాజ్యాంగం పట్ల విధ్వంసకర చర్యగా భావిస్తున్నామన్నారు. మావోయిస్టులు చర్చలకు సిద్ధమని ప్రకటించినా చలించని ప్రధాని, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మొట్టికాయలు వేస్తే మాత్రం ఉగ్రవాదులతో చర్చలకు సిద్ధమయ్యారని విమర్శించారు. పాకిస్తాన్తో కాల్పుల విరమణకు ముందుకొచ్చిన కేంద్ర ప్రభుత్వం, మన దేశ పౌరులైన మావోయిస్టులతో చర్చలు జరపకుండా మారణహోమం ఎందుకు చేస్తోందనీ ప్రశ్నించారు. ప్రభుత్వాలు రాజ్యాంగానికి లోబడి వ్యవహరించాలనీ ఇదే ప్రజాస్వామ్యానికి మౌలిక సూత్రం అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అహింస పునాదులపై నిర్మిత మైందనీ, హింస ఎవరి నుంచైనా వస్తే దాన్ని మేము ఖండిస్తా మన్నారు. గతంలో ఆర్థిక అసమానత లతో నక్సలిజం పుట్టిం దనీ ఆ కాలంలో గ్రామాల్లో జరిగిన అఘాయిత్యాలు నక్సలిజం ద్వారా కొంతవరకైనా తగ్గాయన్నారు. కానీ క్రమేణ నక్సలిజం తప్పుదారి పడుతూ సిద్ధాంతాలకు వ్యతిరేకంగా వ్యక్తిగత కక్షలు తీర్చుకునే ప్రయత్నాలకు వేదికగా మారిందన్నారు. ఇదే సమయంలో నక్సలిజాన్ని నిర్మూలించేందుకు శాంతియుత పరిష్కార మార్గాలను పరిశీలించకుండా శాంతి భద్రత సమస్యను సాకుగా చూపి కేంద్రం ఆపరేషన్ కగార్ పేరిట దుశ్చర్యలకు పాల్పడుతోందన్నారు. ఈ ఆపరేషన్ ద్వారా అటవీ ప్రాంతాల్లోని ఖనిజ సంపదను కార్పొరేట్ కంపెనీలకు దోచిపెట్టేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయనీ చెప్పారు.

కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాజ్యాంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ వస్తోందనీ, మతం, కులం పేరిట రాజకీయ లబ్ధి పొందే ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. 2014లో ఇచ్చిన హామీలు అమలు చేయకుండా, మత సెంటిమెంట్ ను సాకుగా చూపి బీజేపీ అధికారాన్ని నిలబెట్టుకునే ప్రయత్నం చేస్తోందన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో లౌకికవాద శక్తులు ఏకమవాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో కమ్యూనిజం భావాలు ఉన్నవారు బల పడాలనీ, దేశం మొత్తం ప్రజాస్వామ్య భావాలు ఉన్న వ్యక్తులు కలిసికట్టుగా ఉద్యమించాల్సిన సమయం ఆసన్నమైందనీ, కేంద్రంలోని ఫాసిస్టు పాలనకు తగిన గుణపాఠం చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.



## మున్నూరు కాపు మహాసభ రాష్ట్ర అధ్యక్షులుగా పిల్లి శ్రీనివాస్ రావు



కాచిగూడ, జూన్ 1(వాయిస్ టుడే): తెలంగాణ మున్నూరు కాపు మహాసభ రాష్ట్ర అధ్యక్షులుగా పిల్లి శ్రీనివాస్ రావు మరియు రాష్ట్ర కార్య వర్గ సభ్యులు సప్పిడి వెంకటేష్ ప్రమాణ స్వీకారోసాత్సవం చేసిన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ నేపథ్యంలో ఉప్పు రామకృష్ణ, సప్పిడి భాస్కర్, తూము వివేకానంద్, నాగులపల్లి శ్రీధర్ బాబు,సప్పిడి వినీత్,ఉప్పు రాము ఈ కార్యక్రమం లో మున్నూరుకాపు విద్యార్థి వసతి గృహం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ ఎం. ఆర్. వెంకట్ రావు, చేగురి వెంకటేశ్వర్ రావు,.కటికం మహేష్,నూతన రాష్ట్ర కార్య వర్గ సభ్యులు,కుల సంఘ నాయకులు, సభ్యులు, అభిమానులు, శ్రేయోభిలాషులు,పాల్గొన్నారు.

## ఫ్రెండ్స్ వాకర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం



తొర్రూరు, జూన్ 1 వాయిస్ టుడే : తొర్రూరు డివిజన్ కేంద్రంలోని యతిరాజారావు పార్క్ ఫ్రెండ్స్ వాకర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ వాకర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గానికి అధ్యక్షులుగా కత్తి రవీందర్ , కార్యదర్శిగా నాగిరెడ్డి ,కోశాధికారిగా రాములు తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు . గౌరవ అధ్యక్షులుగా డాక్టర్ వి%శీ%జమూరి సుధాకర్ , ఆర్గనైజింగ్ సెక్రటరీగా పెరుమండ్ల రవి ,ఉపాధ్యక్షులుగా కిన్నర యాకయ్య, బోలగాని మహేష్ గౌడ్, జాయింట్ సెక్రటరీగా నూతనకంటి మంగమ్మ, గౌరవ సలహాదారులుగా సోమేశ్వరరావు, యాకూబ్ రెడ్డి, సోమయ్య, బాలాజీ, మహేశ్ ,కృపాకర్ రాజు,వెంకన్న, బుచ్చయ్య, సోమరాములు, వెంకన్న, సోమ నరసయ్య, యాదగిరి తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన టీషర్ట్ ల దాత బొమ్మనబోయిన రాజేందర్ ఈ కార్యవర్గంలోని సభ్యులందరికీ 80 వాకింగ్ టీ షర్ట్ లను అందజేశారు. ఈ సందర్భంగా వాకర్స్ అసోసియేషన్ కార్యవర్గం రాజేందర్ ను ఘనంగా సన్మానించారు .ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన నూతన అధ్యక్షుడు కత్తి రవీందర్ మాట్లాడుతూ వ్యాయామం అనేది ప్రతి ఒక్కరి జీవితంలో చాలా ముఖ్యమైన అంశమని ప్రతి ఒక్కరూ ఉదయం ఒక గంట వ్యాయామానికి కేటాయించాలని తద్వారా భవిష్యత్తు జీవితమంతా ఆనందంగా కొనసాగుతుందని తెలిపారు .ఈ కార్యక్రమంలో సుమారు 80 మంది సభ్యులు యాకూబ్ అలీ, లక్ష్మణ్, బుచ్చిబాబు, వేణు, కిరణ్, మహేశ్, శ్రీకాంత్, రమేష్,నిమ్మల వెంకన్న, శ్రీదర్, సంపత్,యాకయ్య , వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపులు ఏకతాటిపైకి వచ్చి ఐక్యతను చాటాలి




సికింద్రాబాద్ జూన్ 01 (వాయిస్ టుడే ప్రతినిధి): రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మున్నూరుకాపులు ఒకే తాటిపైకి వచ్చి, ఐక్యత చాటాలని తెలంగాణ రాష్ట్ర హైకోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు, తెలంగాణ ఎక్సైజ్, ప్రొహిబిషన్ న్యాయవాది అనుముల జగన్ విజ్ఞప్తి చేశారు. పిల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నూతన తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు మహాసభ ప్రమాణ స్వీకారోత్సవం, ఆత్మీయ సమ్మేళనం ఆదివారం కాచిగూడ మ్యాడం అంజయ్య హాల్లో నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు మహాసభ అధ్యక్షుడిగా పిల్లి శ్రీనివాసరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆయనతో పాటు 29 మంది కార్యవర్గ సభ్యులు, 22 మంది నామినేటెడ్ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హైకోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జగన్, మున్నూరు కాపు విద్యార్థి వసతి గృహం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ ప్రొఫెసర్ ఎం.ఆర్ వెంకట్రావు హాజరయ్యారు. అనంతరం జగన్ మాట్లాడుతూ సమైక్యతతోనే కులం రంగాల్లో బలంగా ఉంటుందని, ఐకమత్యంగా ఉంటేనే ఏదైనా సాధించవచ్చు పిలుపునిచ్చారు. బీద మున్నూరు కాపుల కోసం సేవా కార్యక్రమాలు రాష్ట్రవ్యాప్తంగా మరింతగా విస్తృతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా మున్నూరు కాపు మహాసభకు అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డ పిల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ క్రితం లాగే పథకాలు కొనసాగిస్తామని, ఆర్థికంగా వెనుకబడిన మున్నూరు కాపు కుటుంబాలకు చేయూతనిస్తామని చదువులో ప్రతిభ కనబరిచిన పిల్లలకు స్కాలర్షిప్ లాంటి పథకాలు అందిస్తామని తెలిపారు. నాపై నమ్మకముంచి నన్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్న సభ్యులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యాప్తంగా ఉన్న మున్నూరు కాపులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీశ్రీశ్రీ బ్రమరాంబిక సమేత మల్లికార్జున స్వామి వార్ల కల్యాణం మహోత్సవం

### కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్



కూకట్పల్లి, జూన్ 1(వాయిస్ టుడే): శేరిలింగంపల్లి నియోజక వర్గం నల్లగండ్ల లోని శ్రీశ్రీశ్రీ బ్రమరాంబిక సమేత మల్లికార్జున స్వామి వార్ల కల్యాణం మహోత్సవం శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికపూడి గాంధీ, హైదరాబాద్ మేయర్ శ్రీమతి గద్వాల విజయలక్ష్మి , మాజీ మేయరు బొంతు రామ్మోహన్, కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ తో గొట్టిముక్కల వెంకటేశ్వర రావు కలిసి పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి అన్నప్రసాద కార్యక్రమంలో పాల్గొన్నారు.



## వేములవాడలో భవన నిర్మాణ ఎకార్మిక సంఘాల సమావేశాలు

వాయిస్ టుడే ప్రతినిధి, వేములవాడ/రాజన్న సిరిసిల్ల జిల్లా: వేములవాడలో భవన నిర్మాణ కార్మిక సంఘం, సుతారి సంఘం, సెంట్రింగ్ సంఘాలలో సమావేశాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంగం జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు మాట్లాడుతూ, భవన నిర్మాణ కార్మికుల సమస్యలు మారడం లేదని,థంబ్ సిస్ట0 రద్దు చేయాలని, లేబర్ కార్డులు రెన్యువల్ కావడం లేదని, లాప్స్ ఐనవి-నూతన లేబర్ కార్డులు కూడా ఇవ్వడం లేదని, లాప్స్ ఐనవాటిని ఆన్లైన్లో రద్దు చేసి, నూతన లేబర్ కార్డులు అయే విదంగా చూడాలని లేదా రెన్యువల్ చేయాలని, 55 సంవత్సరాల కార్మికులకు 5 వేల పెన్షన్ ఇవ్వాలని, సహజ మరణం 5 లక్షలు, ఆక్సిడెంట్ 10 లక్షలు, మ్యారేజ్ 1 లక్ష, డెలివరీ 50 వేలు, ఇంటి పర్మిషన్ ల మీద 1% సెస్ డబ్బులను, ప్రయివేటు పరం కాకుండా ప్రభుత్వ ఆధ్వర్యంలోనే ఉండేలా చూడాలని, థంబ్ సిస్టం ను రద్దు చేసే విదంగా కాంగ్రెస్ ప్రభుత్వం చూడాలని, కార్మిక శాఖ ఆధ్వర్యంలో ప్రతి జిల్లాలో కార్మికులు, కార్మిక నాయకులు లేబర్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో బోర్డ్ కమిటీని ఏర్పాటు చేయాలని, పెండింగ్ ఫైల్స్ క్లియర్ చేయాలని, అన్ని రకాల బెనిఫిట్స్ అందించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేయడం జరిగింది. ఈ సమావేశంలో భవన నిర్మాణ కార్మిక సంగం జిల్లా అధ్యక్షులు గాజుల పోశెట్టి, ఎల్ల దేవరాజు, ధర్మ మల్లేశం, బండారి దేవయ్య, కోరేపు శ్రీను, దప్పు శ్రీను, చిలుక అంజయ్య, తదితర కార్మిక సంఘం నాయకులు పాల్గొన్నారు.



## రాజన్న కోడెల సంరక్షణ సక్రమంగా చూడాలి

### కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**పశు వైద్యాధికారుల ఆధ్వర్యంలో ప్రత్యేక శిబిరాలు చికిత్సలు**

**జీవాలకు మెరుగైన దాణా, పచ్చిగడ్డి ఇచ్చేలా ప్రణాళిక**

**32 మందికి ఒక్కొక్కరికి రెండు చొప్పున 64 కోడెల పంపిణీ.**

**కోడెల సంరక్షణకు తీసుకుంటున్న చర్యలను దగ్గరుండి ప్రత్యేకంగా పర్యవేక్షిస్తున్న కలెక్టర్**

వాయిస్ టుడే ప్రతినిధి, వేములవాడ/రాజన్న సిరిసిల్ల జిల్లా: వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి కోడెల సంరక్షణ సక్రమంగా చూడాలని తెలిపారు. కోడెల సంరక్షణ కు పకడ్బందీగా అన్ని చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా స్పష్టం చేశారు. వేములవాడ పరిధిలోని తిప్పాపూర్ లో ఉన్న వేములవాడ శ్రీ రాజేశ్వర స్వామి ఆలయానికి సంబంధించిన గోశాలలోని 32 జతల కోడె పిల్లలను అర్హులైన రైతులకు ఆదివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గోశాల ఆవరణలో మొత్తం పరిశీలించారు. అనంతరం అధికారులకు పలు సలహాలు సూచనలు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. కోడె పిల్లలను పొందిన రైతులు వాటి సంరక్షణ బాధ్యతను పక్కాగా చూడాలని సూచించారు. వాటి నిర్వహణ తదితర అంశాల్లో ఏమైనా పక్కదారి పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గోశాల ఆవరణలో లోతుగా ఉన్న స్థలంలో మట్టిని పోయిస్తూ చదును చేస్తున్నామని తెలిపారు. కోడెలకు మెరుగైన దాణా, పచ్చిగడ్డి అందించేలా ప్రణాళికలు సిద్ధం చేశామని వాటిని అందిస్తున్నామని వివరించారు. పశు వైద్యాధికారుల బృందంతో జీవాలకు వైద్యం అందిస్తూ పర్యవేక్షిస్తున్నామని స్పష్టం చేశారు. హాజరైన ఆర్డీఓ రాధాభాయి, వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం, ఈఓ వినోద్ రెడ్డి, తహశీల్దార్ విజయ ప్రకాష్ రావు, మున్సిపల్ కమీషనర్ అన్వేష్, తదితరులు ఉన్నారు.



## మానవహక్కుల పరిరక్షణ సమితి జిల్లా మహిళా అధ్యక్షురాలిగా సోమ లక్ష్మి నియామకం

వరంగల్ ( వాయిస్ టుడే ) జూన్ 01 : జాతీయ హ్యూమన్ రైట్స్ పరిరక్షణ సమితి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు సహీరా బాను  వరంగల్ జిల్లా మానవ హక్కుల పరిరక్షణ సమితి మహిళా అధ్యక్షురాలిగా నగరం లోని శివనగర్ కు చెందిన సోమ లక్ష్మిని, జిల్లా ఉపాధ్యక్షురాలిగా తురాయి రజిని నీ  అలాగే రాష్ట్ర ఉపాధ్యక్షురాలిగా పారిజాతం వైశ్నవి  నియమించారు. ఈ సందర్బంగా వారికి నియామక పత్రాలను అందజేయడం జరిగింది  తమపై నమ్మకం ఉంచి తమ కు వరంగల్ జిల్లా బాధ్యతలను అప్పగించినదుకు గాను సహీరా భాను కు వారు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈసందర్బంగా ఆమె ను పూల బొకే,శాలువాతో సత్కారం చేశారు.



## ముదిరాజ్ కులస్తుల ఆధ్వర్యంలో ఘనంగా పెద్దమ్మ తల్లి బోనాలు..

హన్మకొండ ( వాయిస్ టుడే ) జూన్ 01 : హనుమకొండ జిల్లా లక్ష్మీపురం గ్రామంలో ఆదివారం ముదిరాజ్ కులస్తుల ఆరాధ్య దైవమైన  పెద్దమ్మ తల్లి బోనాలను ముదిరాజ్ కులస్తులు ఆదివారం ఘనంగా నిర్వహించారు.  ప్రతి సంవత్సరం మహిళలు బోనాలు ఎత్తుకొని డప్పు చప్పుల్లు శివసత్తుల పూనకాల మధ్య ఆలయానికి చేరుకొని అమ్మవారికి  మొక్కులు సమర్పిస్తారు.  ఈ ఏడు కూడ  పెద్ద సంఖ్యలో మహిళలు డప్పు చప్పుళ్ళ మధ్యఆలయనికి వెళ్లి అమ్మవారి కీ భక్తి తో మొక్కులు చెల్లించుకొన్నారు  మత్స్య సహకార సంఘం గ్రామ అధ్యక్షులు  పల్లెబోయిన శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆలయం వద్ద ఘనంగా ఏర్పాట్లు చేయడం జరిగింది.

## ఘనంగా పూర్వవిద్యార్ధుల సమ్మేళనం

తొర్రూరు, జూన్ 1 వాయిస్ టుడే : ఒకే పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు 30 ఏళ్ల తర్వాత ఆత్మీయ సమ్మేళనంలో కలుసుకున్నారు. పట్టణంలోని తొర్రూరు జెడ్పిఎస్ఎస్ హైస్కూల్  లో చదువుకున్న 1995 -1996 బ్యాచ్ పదవ తరగతి విద్యార్థులు ఆదివారం స్థానిక లైన్స్ క్లబ్ భవనంలో కలుసుకున్నారు. తాము చదువుకున్న పాఠశాలలో ఒకే వేదికపై కలుసుకోవాలన్న ఆలోచనలతో గత కొన్ని రోజుల నుంచే పూర్వ విద్యార్థులు ప్రణాళిక రూపొందించుకుని సమ్మేళనంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తమకు విద్య బోధించిన ఆనాటి పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. పూర్వ విద్యార్థులు చిన్ననాటి జ్ఞాపకాలను ఒకరికి ఒకరు ఎవరు వేసుకుని ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కొత్తూరు రమేష్, కుంట రవి, మెరుగు వెంకటేశ్వర్లు, అలవాల రమేష్, ఇట్టే రాజు, శీలం వెంకన్న, రావుల రమేష్, ఐలయ్య, తీగల వెంకటరెడ్డి, గంధం శ్రీరామ్, మూర్తి, జనార్దన్, శీలం యాకయ్య, పంజాల అశోక్, ఝాన్సీ, సునీత, శ్రీలత, సంధ్య, బైరి స్వప్న, విజయ, సరస్వతి, ఇందిర, గడల చంద్రయ్య, గడల వెంకన్న, సలీం, రేగురి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## శాంతి భద్రతల పరిరక్షణకై పోలీస్ కవాతు

### -వరంగల్ ఏసీపీ నందిరాం నాయక్

వరంగల్ ( వాయిస్ టుడే ) జూన్ 01 : వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు శాంతి భద్రతల పరిరక్షణ కోసం మేమున్నామంటూ ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ తో కవాతు నిర్వహిస్తున్నామని వరంగల్ ఏసీపీ నందిరాం నాయక్ తెలిపారు. ఈ మేరకు వరంగల్ సబ్ డివిజన్ పరిధిలో వివిధ  పోలీసు బలగాల ఆధ్వర్యంలో వరంగల్ నగర కేంద్రంలో ఆదివారం ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ బలాగలతో కవాతు చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఏసీపీ నందిరాం నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండా ఊపి కవాతు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో  పోలీస్ అధికారులు, ఇన్స్పెక్టర్ లు  తుమ్మ గోపిరెడ్డి, షుకూర్, ట్రాఫిక్ సిఐ రామకృష్ణ లతో పాటు ఎస్. ఐ లు ఇతర పోలీస్ సిబ్బంది, పాల్గొన్నారు.

## సీనియర్ జర్నలిస్టు కు అవామేహింద్ ఆర్థిక సహాయం



ఖమ్మం , జూన్ 1 ( వాయిస్ టుడే ): ఖమ్మం జిల్లాలో పలు దిన పత్రికలలో స్టాఫ్ రిపోర్టర్ గా పనిచేసిన సీనియర్ జర్నలిస్ట్  , ప్రస్తుతం విజన్ ఆంధ్ర దినపత్రికకు ఖమ్మం జిల్లా బ్యూరోగా విధులు నిర్వహిస్తున్న భవానీ  సింగ్ కు అవామే హింద్ వెల్ఫేర్ చారిటబుల్ ఫౌండేషన్ చైర్మన్ హాఫిజ్ మహమ్మద్ జవ్వాద్ అహ్మద్  ఆర్థిక సహాయం అందించారు. అనారోగ్యంతో బాధపడుతున్న  భవాని సింగ్ ను కలిసి జవ్వాద్ ,  5000 రూపాయల నగదు అందజేశారు. అవామే హింద్ వెల్ఫేర్ చారిటబుల్ ఫౌండేషన్ చైర్మన్ గానే కాకుండా ఏతే మాద్ ఉర్దూ దిన పత్రికకు ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో గా  పనిచేస్తున్న జవ్వాద్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వాలు , జర్నలిస్టుల యూనియన్లు కూడా ఇలాంటి సమయంలో సీనియర్ రిపోర్టర్లను ఆదుకోవాల్సిన అవసరం ఉందన్నారు.పాత్రికేయ రంగంలో, జర్నలిజం విలువలను కాపాడుతూ, నాలుగు దశాబ్దాల అనుభవశాలి  భవాని సింగ్ అని, ఆయన ను సన్మానించడం, సత్కరించటం, సహాయపడటం మన కర్తవ్యం అన్నారు.

# తెలంగాణ కోసం కొట్లాడినోడు కేసీఆర్

**కేసీఆర్ సచ్చుడో తెలంగాణ వచ్చుడో అని తెగించినోడు..**

**ఏ ఒక్క హామీని పూర్తి స్థాయిలో అమలు చేయని కాంగ్రేస్ ప్రభుత్వం**

**తెలంగాణను దగా చేస్తున్న పార్టీ బీజేపీ పార్టీ**

**రాష్ట్ర అవతరణ వేడుకలు ఘనంగా నిర్వహించుకుందాం...**

**ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్**



హనుమకొండ జిల్లా, వాయిస్ టుడే: స్వరాష్ట్రం తెలంగాణ కోసం కొట్లాడినోడు మహానేత కేసీఆర్ అని రాష్ట్ర ప్రభుత్వభుత్వ మాజీ చీఫ్ విప్, హనుమకొండ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. ఆదివారం బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వినయ్ భాస్కర్ మాట్లాడారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనే ధ్యేయంగా ఏర్పడిన పార్టీ నాటి టీఆర్ఎస్ నేటి బీఆర్ఎస్ పార్టీ అని.. కేసీఆర్ సచ్చుడో తెలంగాణ వచ్చుడో అని తెగించినోడు మా నాయకుడు అని.. కేసీఆర్, తెలంగాణ రాష్ట్ర ప్రజల ఉద్యమ ఫలితమే స్వరాష్ట్రం అని తెలిపారు. కేసీఆర్‌ది తెలంగాణ ప్రజలది పేగుబంధం, విడదీయలేని అనుబంధం అని సకల జనులను ఏకం చేసి గమ్యాన్ని ముద్దాడిన మహానాయకుడు కేసీఆర్ అని  వినయ్ భాస్కర్ అన్నారు. 14 ఏండ్ల పాటు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటే లక్ష్యంగా పోరాడిన యోధుడు కేసీఆర్ అని, సాధించిన తెలంగాణను 10 ఏండ్లలో దేశంలోనే అగ్రభాగన నిలిపిన గొప్ప పరిపాలన దక్షుడు కేసీఆర్ అని తెలిపారు.

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేందుకు 420 హామీలు, 6 గ్యారెంటీలు ఇచ్చింది కానీ ఈ 18 నెలల కాలంలో ఏ ఒక్క హామీని పూర్తి స్థాయిలో అమలు చేసిన పాపాన పోలేదని, కాంగ్రెస్ హామీలు అన్ని అమలు చేసే వరకు పోరాడుతామని తెలిపారు. కాంగ్రెస్ హయాంలో అన్ని వర్గాలకు అన్యాయం జరుగుతోందని, తెలంగాణకు ద్రోహం చేసింది దగా చేసింది కాంగ్రెస్ పార్టీ అని మండిపడ్డారు. ప్రజలందరు మరల ఇప్పుడు కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారన్నారన్నారు. మహాత్మ గాంధీ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మార్గాల్లో నాడు ఉద్యమాన్ని నడిపితే ఆ తరువాత ప్రభుత్వాన్ని కేసీఆర్ నడిపారని తెలిపారు. కేసీఆర్ హయాంలో సంక్షేమం - అభివృద్ధి రెండే జెండాగా ముందుకుపోవడం జరిగిందన్నారు. బీజేపీ పార్టీ తెలంగాణకు తీరని అన్యాయం చేసిందని, బీజేపీ 10 ఏండ్ల పాలనలో ఏ నాడు ప్రత్యేక నిధులు మంజూరు చేసిన పాపాన పోలేదని, తెలంగాణను దగా చేస్తున్న పార్టీ బీజేపీ పార్టీ అని, విభజన చట్టంలోని హామీలను కూడా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అమలు చేయకుండా తుంగలో తొక్కిందన్నారు. 8 మంది బీజేపీ పార్లమెంట్ సభ్యులు తెలంగాణకు తెచ్చిన నిధులు ఏమీ లేవని కాంగ్రెస్, బీజేపీ పార్టీ లు తెలంగాణ ప్రజలను మోసం, దగా చేశాయని దాస్యం వినయ్ భాస్కర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్లు నాగూర్ల వెంకటేశ్వర్లు, మర్రి యాదవ రెడ్డి, కార్పొరేటర్లు బొంగు అశోక్ యాదవ్, సంకు నర్సింగ్, ఇమ్మడి లోహిత రాజు, నల్లా స్వరూప రాణి రెడ్డి, సోదా కిరణ్, మాజీ కార్పొరేటర్లు ఉడతల సారంగపాణి, జోరిక రమేష్, పశ్చిమ నియోజకవర్గ కో-ఆర్డినేటర్ పులి రజినీకాంత్, నాయకులు పత్తి సంపత్ రెడ్డి, వీరేందర్, పుల్లయ్య, నవీన్, యాకుబ్, రఘు, చాగంటి రమేష్, బచ్చు అనిల్ కుమార్ నాయకులు పాల్గొన్నారు.

**రాష్ట్ర అవతరణ వేడుకలు ఘనంగా నిర్వహించుకుందాం...**

తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకలను జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించనున్నామని దాస్యం వినయ్ భాస్కర్ తెలిపారు.  గ్రామగ్రామాన జాతీయ జెండాతో పాటు పార్టీ జెండాను ఎగరేవేయాలని, కేసీఆర్ చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించాలని కోరారు. మోసపూరిత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరును ప్రజల్లోనే ఎండగట్టాలని పిలుపునిచ్చారు. నేడు ఉదయం 9 గంటలకు తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకలను నిర్వహించనున్నట్లు, కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ రాజ్యసభ సభ్యులు కెప్టెన్ లక్ష్మీకాంత రావు హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమానికి పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున హాజరుకావాలని వినయ్ భాస్కర్ కోరారు.

## పరికిపండ్ల సత్యనారాయణ జ్ఞాపకార్థంగా వాలీబాల్ టోర్నమెంట్



పెద్దపల్లి జిల్లా: జూన్ 1( వాయిస్ టుడే)  గోదావరిఖని: పరికిపండ్ల నరహరి ఐ.ఏ.ఎస్. తామ నివాసంలో ఆవిష్కరించారు.క్రీడా అభివృద్ధికి తోడ్పడేలా, యువ ఆటగాళ్లను ప్రోత్సహించే ఉద్దేశంతో ఈ పోటీలు ఎంతో ఉత్సాహభరితంగా జరగనున్నాయని వారు తెలిపారు. ఈ వాలీబాల్ పోటీల్లో పాల్గొనదలచిన ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్, వరంగల్, నిజామాబాద్ జిల్లాల నుండి వాలీబాల్ జట్లు/ఆటగాళ్లు ముందుగానే తమ పేర్లు నమోదు చేసుకోవాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఆసక్తి గల ఆటగాళ్లు లేదా జట్లు మరిన్ని వివరాల కోసం నిర్వాహకులను సంప్రదించగలరు.

బహుమతులు:

మొదటి బహుమతి: 50,000 రెండవబహుమతి?25,000మూడవ బహుమతి?10,000

నాలుగవ బహుమతి: 5,000

వివరాలకు సంప్రదించండి ఫోన్ నంబర్స్...

9948684345, 9949247606, 8106019707



## శార్వాణినీ సత్కరించిన ఎంపీ వద్దిరాజు

ఖమ్మం , జూన్ 1 ( వాయిస్ టుడే ): రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఉత్తమ విద్యార్థిని శార్వాణిని శాలువాతో సత్కరించారు.కొత్తగూడెం రామవరం 2 ఇంక్లైన్ వ్యాస్తవ్యులు, బీఆర్ఎస్ కు చెందిన తమ్మిశెట్టి రమేష్-నాగమణి దంపతుల  కూతురు శార్వాణి ఇంటర్మీడియట్ ఏంపీసీ ప్రథమ సంవత్సరం పరీక్షల్లో 470 మార్కులకు గాను 460 మార్కులు సాధించి అత్యుత్తమ ప్రతిభ కనబర్చారు.కాగా, రమేష్ తన కూతురు శార్వాణిని వెంట తీసుకుని విద్యానగర్ వార్డ్ మెంబర్, ఆప్తమిత్రుడు గజ్జెల కృష్ణమూర్తితో పాటు ఎంపీ రవిచంద్రను ఆదివారం ఖమ్మంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా శార్వాణి సాధించిన మార్కుల గురించి ఎంపీ రవిచంద్ర తెలుసుకుని ఆమెను హృదయపూర్వకంగా అభినందిస్తూ శాలువాతో సత్కరించి ఆశీర్వదించారు.ఆ తర్వాత రమేష్, కృష్ణమూర్తిలు ఎంపీ వద్దిరాజును శాలువాతో సన్మానించారు.

## అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా సాయంత్రం వేడుకల నిర్వహణ..

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**సాయంత్రం నిర్వహించు వేడుకలలో రాజీవ్ యువ వికాసం యూనిట్ల మంజూరు ఉత్తర్వుల పంపిణీ**



ఖమ్మం , జూన్ -1 ( వాయిస్ టుడే ): జూన్ 2న రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల సందర్భంగా సాయంత్రం 4-00 గంటలకు జిల్లాలోని ఆయా అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా నిర్వహించు వేడుకలలో ప్రజలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు జూన్ 2న సాయంత్రం నాలుగు గంటలకు జిల్లాలోని ప్రతి నియోజక వర్గ పరిధిలో స్థానిక ఎమ్మెల్యేల ఆధ్వర్యంలో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు జరుగుతాయని అన్నారు.

సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలో రాణి ఫంక్షన్ హాల్, వైరా నియోజకవర్గంలో మధిర రోడ్డులోని కమ్మవారి కళ్యాణ మండపం, మధిర నియోజకవర్గ పరిధిలో రిక్రియేషన్ క్లబ్, ఖమ్మం నియోజకవర్గంలో శ్రీభక్త రామదాసు కళాక్షేత్రం, పాలేరు నియోజకవర్గం పరిధిలో టి.సి.వి. రెడ్డి ఫంక్షన్ హాల్ నందు వేడుకలు జరుగుతాయని కలెక్టర్ తెలిపారు.  ఆయా నియోజకవర్గాల్లో సాయంత్రం 4.00 గంటలకు నిర్వహించి వేడుకల నందు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, అనంతరం ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలపై స్థానిక ఎమ్మెల్యే తన సందేశాన్ని అందిస్తారని, రాజీవ్ యువ వికాసం పథకం క్రింద మంజూరు చేసిన స్వయం ఉపాధి యూనిట్ పత్రాలను లబ్ధిదారులకు పంపిణీ చేస్తారని అన్నారు. అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాలలో సాయంత్రం నిర్వహించే రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలలో ప్రజలు, ప్రజాప్రతి నిధులు, అధికారులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



## జూన్‌లో బహిరంగ సభలకు అనుమతులు లేవు

### జిల్లా ఎస్పీ డి జానకి సూచనలు

(వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా  జూన్ 1) పాలమూరు లో శాంతి భద్రతల  ప్రశాంతత ను పెంపొందించేందుకు జూన్ 1 నుండి 30 వరకు  జిల్లా అంతటా 30 పోలీస్ ఆక్ట్ 1861 అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ డి.జానకి, ఆదివారం  ప్రకటనలో తెలిపారు.ఈ 30 పోలీస్ ఆక్ట్ 1861 అమలులో ఉన్నందున జిల్లాలో సబ్ డివిజనల్ పోలీస్ అధికారి లేదా పోలీస్ ఉన్నత అధికారుల నుంచి అనుమతి లేకుండా ఎటువంటి పబ్లిక్ మీటింగులు, ఊరేగింపులు, ధర్నాలు జరుపరాదు. నిషేధమని అన్నారు ఆయుధములు  కత్తులు, చాకులు, కర్రలు, జెండా కర్రలు, దుడ్డు కర్రలు, తుపాకులు ప్రేలుడు పదార్థములు, నేరమునకు ఎటువంటి ఆయుధములను వాడరాదు. ప్రజలకు ఇబ్బంది, చిరాకు కలిగించేందుకు దారితీసే పబ్లిక్ మీటింగ్ లను మరియు నిషేధం. లౌడ్ స్పీకర్ లు, డీజే లు వంటివి కూడా ఈ సమయంలో నిషేధము. నియమాలు ఎవరైనా ఉల్లంఘించిన  30 పోలీస్ ఆక్ట్ 1861 కింద శిక్షార్హులు అగుదురని ఎస్పి  పేర్కొన్నారు.

# డాక్టర్ బుక్కా సత్యనారాయణకు కళారత్న అవార్డు ప్రధానం



ఖమ్మం , జూన్ 1 ( వాయిస్ టుడే): త్యాగరాయ గాన సభలో జరిగిన మెగా హెల్పింగ్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో సాహిత్య సాంస్కృతిక సభ వ్యవస్థాపక అధ్యక్షులు మరియు మేనేజింగ్ డైరెక్టర్ శ్రీమతి శిరీష రెడ్డి ఆధ్వర్యంలో కళా రత్న అవార్డ్స్ అందజేయడం జరిగింది. ఈ పురస్కారం ఖమ్మం జిల్లా నుండి ఇద్దరికి మాత్రమే అందుకున్నారు. వారిలో ఒకరు ప్రముఖ కవి రచయిత నంది అవార్డు గ్రహీత సామాజిక సేవకులు డాక్టర్ బుక్కా సత్యనారాయణ కు ఆ వేదికపై కళా రత్న అవార్డు ప్రముఖుల చేతుల మీదుగా పురస్కారం అందుకున్నారు.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర అడిషనల్ డీజీపీ హైదరాబాద్ శ్రీ గౌరవనీయులు రాందాస్ తేజవత్ నాయక్ మరియు హెల్త్ అడ్వైజర్ శ్రీలత గారు సినీ హీరో పృథ్వీరాజ్ రుద్ర ఈవెంట్స్ హైదరాబాద్ రుద్రా శ్రీను సినీ యాక్టర్ ప్రేమ ప్రసాద్ సినీ యాక్టర్ సునీల్ హైదరాబాద్ వారి చేతుల మీదుగా అయ్యా రంగాల్లో సేవలు అందించిన వారికి పురస్కారం కళా రత్న అవార్డు ప్రధానం చేయాలని ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్ర నుండి నంది అవార్డు గ్రహీత డాక్టర్ సత్యనారాయణకు అందించడం జరిగిందని మెగా హెల్పింగ్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మేనేజింగ్ డైరెక్టర్ పైన శ్రీమతి పి శిరీష రెడ్డి తెలిపారు.

ఇలా సేవా దృక్పథం కలవారిని గౌరవించుకోవడం గొప్ప సాంప్రదాయమని పేర్కొన్నారు. బుక్కా సత్యనారాయణ మట్టి మనుషుల మౌనం నివురుగా పోయిన నిజం 60 ఏళ్ల సామాజిక సాహితీ ప్రస్థానం వంటి పుస్తకాలు వెలువరించి తన రచనలతో సామాజిక చైతన్యం కలిగించారు. ప్రపంచ తెలుగు మహాసభల్లో పాల్గొని అప్పటి ముఖ్యమంత్రి చేతుల మీదుగా సాహితీ పురస్కారం నగదు పురస్కారం అందుకున్నారని వారు తెలిపారు. రెండు తెలుగు రాష్ట్రాలలో ఉన్నటువంటి సాహితీమూర్తులు దిగ్గజాల దగ్గర ఎన్నో పురస్కారాలు ఎన్నో అవార్డ్స్ తీసుకోవటం గొప్ప విషయం. ముఖ్యంగా సాహితీ దిగ్గజం డాక్టర్ సి నారాయణ రెడ్డి ని వారు ప్రత్యేకంగా కలుసుకోవడం వారిచే ముందుమాట రాయించుకోవడం వారితో ఎంతో స్నేహంగా ఉండటం ఎంతో చెప్పుకోదగ్గ విషయం. ప్రముఖ సాహితీమూర్తులు గజల్ శ్రీనివాస్ మండలి బుద్ధప్రసాద్ దేశపతి శ్రీనివాస్ సుద్దాల అశోక్ తేజ జయరాజు వంటి ప్రముఖుల సాహితీ వారసత్వంలో రెండు తెలుగు రాష్ట్రాల్లో సాహితీ సభల్లో పాల్గొని కీర్తి పురస్కారాన్ని అందుకున్నారని వారు గుర్తు చేశారు. వీరు కవి రచయితగా సామాజ సేవకులుగానే కాక వికాస వేదిక సాహితీ సంస్థ రాష్ట్ర గౌరవ అధ్యక్షులుగా తెలంగాణ రచయితల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా రెడ్ క్రాస్ సొసైటీ కార్యవర్గ సభ్యులుగా మున్సిపల్ ఉద్యోగుల సంఘం గౌరవ అధ్యక్షులుగా ప్రిన్సెస్ అసోసియేషన్ గౌరవ సభ్యులుగా సీనియర్ సిటిజన్ సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులుగా సేవలు అందిస్తున్నారని ముఖ్యులు అన్నారు. ముఖ్యంగా కరోనా సమయంలో చనిపోయిన వారిని కన్నడం చేయుట చికిత్స పొందుతున్న వారికి అండగా ఉండి వైద్యశాల ఇప్పించడం కరోనా పరిస్థితిలపై ఎప్పటికప్పుడు అవగాహన కల్పించడం వంటి కార్యక్రమాల్లో విరివిగా పాల్గొని మరియు అనాధలకు అన్నదానం వివిధ సేవా రంగాలలో సేవలందించడం మానవత్వం గల వ్యక్తిగా సమాజానికి తన సేవలు అందించి ఇప్పుడు నంది అవార్డు డాక్టరేట్ కలవరత్న అవార్డు ఇలా ఎన్నో పెద్దల సమక్షంలో సాహితీ పురస్కారాలు అందుకోవటం నిజంగా గర్వించదగ్గ విషయం ఇంకా నిరుపేదలకు అనాధలకు 65 మందికి ఎంతో వేరే ప్రయాసాలతో వారికి వృద్ధాప్య వితంతు పెన్షన్లు మంజూరు చేయించారు.

ఈరోజు వారి సేవలను గుర్తించి హైదరాబాద్కు పిలిపించి త్యాగరాయ గాన సభలో కలరత్నం అవార్డు వారికి ప్రధానం చేయడం మా సంస్థకు ఎంతో గర్వంగా ఉందని వారు తెలిపారు. సత్యనారాయణ ఇంకా ఎన్నో పురస్కారాలు అవార్డులు అందుకోవాలని అన్నారు. సత్యనారాయణ గారు ఈ అవార్డ్స్ అందుకోవడం మా సాహితీ సంస్థకు సాహితీ లోకానికి ఎంతో గర్వకారణం అని వికాస వేదిక అధ్యక్షులు కార్యదర్శి సాధనాల వెంకటస్వామి నాయుడు లెజెండ్ శ్రీనివాస్ కొంపెల్లి రామయ్య ఆంబోతు జయ వాసు గాజుల భారతి ఎడవల్లి శైలజ శ్రీనివాస్ కొత్త శంకర్ రెడ్డి మరి వికాస వేదిక భద్రాద్రి కొత్తగూడెం మహబూబాద్ సూర్యపేట అధ్యక్ష కార్యదర్శులు వారి కార్యవర్గం మరియు గుర్రం జాషువా సాహిత్య వేదిక అధ్యక్షులు కార్యదర్శి మువ్వా శ్రీనివాసరావు పగిడిపల్లి వెంకటేశ్వర్లు అక్షరాలతో నిర్వాహకులు నామా పురుషోత్తం రాస మల్ల ఉపేందర్ దాసరి శ్రీనివాస్ కన్నెగంటి వెంకటయ్య రౌతు రవి పలు పలువురు కవులు రచయితలు సామాజికవేత్తలు సత్యనారాయణకు కళా రత్నం అవార్డు రావడం ఎంతో ఆనందదాయకమని వారు ఇంకెన్నో పురస్కారాలు అందుకోవాలని అన్నారు.

## కొత్తగూడెం ఏరియా ఉత్తమ ఉద్యోగులు వీరే





భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే జూన్ 1: 11వ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా కొత్తగూడెం ఏరియాకు గాను పానుగంటి రాంబాబు, జనరల్ అసిస్టెంట్, జేవిఆర్ఓసి జక్కుల గట్టయ్య, సాంప్లింగ్ మజ్దూర్, ఆర్సిహెచ్పి లను ఉత్తమ ఉద్యోగులు గా ఎంపిక చేయడం జరిగింది. వీరిలో పానుగంటి రాంబాబు, జనరల్ అసిస్టెంట్, జె.వి.ఆర్.ఓ.సిను తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని కొత్తగూడెం లోని ప్రకాశం స్టేడియం నందు జరుగు సెంట్రల్ ఫంక్షన్లో సి ఎండ్ ఎండి ఎన్. బలరాం చేతుల మీదుగా జక్కుల గట్టయ్య, సాంప్లింగ్ మజ్దూర్, ఆర్సిహెచ్పి కీ తేది 02.06.2025 న ప్రగతి వనం, రుద్రంపూర్ నందు సాయంత్రం 07.00 గంటలకు జరుగు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు చేతుల మీదుగా సన్మానం జరుగును.




## ప్రైవేటు పాఠశాలలకన్నా ప్రభుత్వ పాఠశాలలు మేలు

### కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు తాళ్ల పెల్లి సదానందం

భీమదేవరపల్లి, జూన్ 1,( వాయిస్ టుడే ప్రతినిధి ): హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలలోని ఆదివారం రోజున భీమదేవరపల్లి గ్రామ పంచాయతీ ఆవరణలో ప్రభుత్వ పాఠశాలలో పిల్లల చేర్పించుటకై ప్రచార జాతర కార్యక్రమం చేపట్టడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు తాళ్లపల్లి సదానందం మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల లో అన్ని రకాల సౌకర్యాలు వసతులు వున్నాయి అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు మరియు పిల్లలకు టెక్స్ట్ బుక్స్, నోట్ బుక్స్, స్కూల్ యూనిఫామ్స్ ఆట వస్తువులతో విశాలమైన గ్రౌండ్ ఓపెన్ జిమ్ము అన్ని వసతులు తెలంగాణ గవర్నమెంట్ కల్పించింది. కావున ప్రభుత్వ పాఠశాలలోనే పిల్లలను చేర్పించాలి ప్రైవేటు పాఠశాల వద్దు ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకుందాం. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ వారు సంబంధిత వ్యక్తులు పాల్గొనడం జరిగింది.

# నాలుగు సార్లు కలిశాం.. న్యాయం చేయండి మీరు న్యాయం చేయకుంటే చావే శరణ్యం

## ఆశ్రమ నిర్మాణం లో భూములు కోల్పోయిన భాదితులు



వాయిస్ టుడే ప్రతినిధి, ఎల్లారెడ్డిపేట/ రాజన్న సిరిసిల్ల జిల్లా: వెంకటాపూర్ లో ఓమో జయ ఆశ్రమం నిర్మాణం లో ఆశ్రమ నిర్వహకులు తమ మూడు ఎకరాల భూమి ఖబ్జా చేశారని జిల్లా కలెక్టర్ గారికి ప్రజావాణి లో నాలుగు సార్లు కలిశాం. పిర్యాదులు తీసుకుంటున్నారు. పిర్యాదులు తీసుకోవడం తప్ప మేం చేసిన పిర్యాదుల పై ఇంతవరకు కలెక్టర్ స్పందించకపోవడంతో మాకు అన్యాయం జరుగుతుందని వెంకటా పూర్ లో ఓమో జయ ఆశ్రమం నిర్మాణం లో ఆశ్రమ నిర్వహకులు తమ మూడు ఎకరాల భూమి ఖబ్జా చేశారని తమకు న్యాయం చేయాలంటూ న్యాయబద్ధంగా రైతులకు రావలసిన ఆశ్రమ నిర్వహకులు చేసిన భూమి కబ్జా చేసిన చోట జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా కు ఇచ్చిన పిర్యాదు పత్రాల రిసీవ్డ్ పత్రాలను మీడియా కు చూపించి వారి ఆవేదన వ్యక్తం చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి. మండలం లోని వెంకటా పూర్ కు చెందిన సంగెం బాలయ్య, నోముల రజిత, ఎరుకల ప్రశాంత్ లకు సుమారు ముగ్గురికి కలిపి 13 ఎకరాలకు పైగా భూమి ఉంది. గ్రామంలోని 982 సర్వే నంబర్ లో ముగ్గురు రైతులకు పట్టా భూమి ఉంది. ఇక్కడే 968 సర్వే నంబర్ లో చాలా వరకు అసైండ్ భూమి ఉంది. కాగా ఆశ్రమ ప్రహరీ గోడ సంగెం బాలయ్య, నోముల రజిత కు, ఎరుకల ప్రకాష్ ల కు చెందిన పట్టా భూమిని ఆక్రమిస్తూ పెద్దఎత్తున ప్రహరీ గోడ దీనికే భారీ గేటును అమర్చారు. ఆశ్రమ నిర్మాణం సమయంలో తమ భూమి ని ఆక్రమిస్తూ నిర్మాణం చేస్తున్నారని గతంలో అప్పటి జిల్లా కలెక్టర్ వద్దకు వెళ్లగా సర్వే చేయాలని జెడిని ఆదేశించారు. ఉమ్మడి కరీంనగర్ లో గల జెడి క్షేత్ర స్థాయిలో విచారణ జరిపారు. జెడి చేసిన కొలతల పై అనుమానం రాగ తిరిగి మళ్లీ కొలతలు వేయాలని జెడి ని కోరగా తాను తప్పుగా కొలతలు వేశానని ఒప్పుకున్నాడు. తిరిగి తమకు న్యాయం చేయాలని కోరుతూ అప్పటి జిల్లా కలెక్టర్ ను కలవగా జగిత్యాల, పెద్దపల్లి, కరీంనగర్, సిరిసిల్ల జిల్లా సర్వేయర్ లతో త్రి సభ్య కమిటీ వేసి కొలతలు వేయగా ఆశ్రమ నిర్వాహకులు ప్రభుత్వ భూమి, రైతులకు చెందిన పట్టా భూమిని ఆక్రమించింది నిజమేనని తేల్చి నివేదిక అందించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా గా మారిన తరువాత జిల్లా కలెక్టర్ కార్యాలయం లో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో తమకు అన్యాయం జరిగిందని అప్పటి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ని కలవగా క్షేత్ర స్థాయిలో విచారణ జరిపి నివేదిక సమర్పించాలని ఏ డి శ్రీనివాస్ ను ఆదేశించారు. అంతలోపే ఇటు జిల్లా కలెక్టర్, అటు ఏ డి ఇరువురు బదిలీ అయ్యారు. ప్రస్తుత జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా కు ఆశ్రమ ప్రహరీ గోడ మా పట్టా భూమిలో కట్టారని నాలుగు సార్లు కలిశామని అయినా జిల్లా కలెక్టర్ నామ మాత్రంగా స్పందించారని మరో మారు వెళితే సిరిసిల్ల ఆర్డీఓ ను ఆశ్రమం ప్రహరీ గోడ నిర్మాణం పై విచారణ నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. ఆర్డీఓ విచారణ జరుపదంలో నిర్లక్ష్యం వహించడం తో రైతులు సమాచార హక్కు చట్టం కింద జిల్లా కలెక్టర్ ఇచ్చిన నివేదిక ప్రకారం ఎందుకు కూల్చివేయడం లేదని వివరణ కోరగా పొంతన లేని సమాధానం తో కూడిన ఉత్తరాన్ని రిజిస్టర్ పోస్ట్ చేశారని జిల్లా కలెక్టర్ నుండి మొదలుకుని ఆర్డీఓ వరకు అందరూ తమకు అన్యాయం చేస్తున్నారని వెంటనే జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ చూపి మా భూమిలో కట్టిన ఆశ్రమ గోడ కూల్చి మాకు రావలసిన భూమి అప్పగించి న్యాయం చేయాలని లేని పక్షం లో మూడు కుటుంభాల వారిమి ఆత్మహత్య చేసుకునే పరిస్థితి నెలకొందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.



## కవి, రచయిత బిర్రు పరమేశ్వర్‌కు అరుదైన సన్మానం

పెద్దవంగర, జూన్ 01 (వాయిస్ టుడే): సాహిత్య లోకంలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచుకున్న కవి, రచయిత బిర్రు పరమేశ్వర్ అరుదైన గౌరవాన్ని అందుకున్నారు. హైదరాబాద్‌లోని ప్రతిష్టాత్మక త్యాగరాయ గానసభలో మెగా హెల్పింగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం జరిగిన 'గురు శిరోమణి, నాట్య మయూరి, కళారత్న సేవా ప్రతిభ అవార్డుల' కార్యక్రమంలో ఆయనకు సన్మానం జరిగింది. ఈ సన్మానం, ఆయన సాహిత్య కృషికి, ముఖ్యంగా 'లక్ష్యాన్ని వదలకు' అనే కవితకు దక్కిన గుర్తింపు.

ఈ వేడుకలో మెగా హెల్పింగ్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు శిరీషారెడ్డి, ప్రముఖ సినీ నటుడు పృథ్వీరాజ్ కలిసి బిర్రు పరమేశ్వర్‌ను శాలువాలతో సత్కరించి, ప్రశంసా పత్రం, జ్ఞాపికను అందజేశారు. వడ్డెకొత్తపల్లి గ్రామంలో పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వర్తిస్తున్న పరమేశ్వర్, ఈ కార్యక్రమంలో తాను రచించిన 'లక్ష్యాన్ని వదలకు' అనే కవితను గానం చేశారు. ఈ కవిత, ఆశావాదం, పట్టుదల, లక్ష్య సాధన వంటి గొప్ప విలువలను ప్రతిబింబిస్తూ అక్కడున్న వారిని ఎంతగానో ఆకట్టుకుంది. ఆయన కవితా గానాన్ని ఎంతగానో అభినందిస్తూ ఈ పురస్కారాన్ని అందజేశారు. బిర్రు పరమేశ్వర్ అందుకున్న ఈ సన్మానం పట్ల ఆయన సహచర ఉద్యోగులు, మండల వాసులు హర్షం వ్యక్తం చేశారు. ఇది ఆయన సాహిత్య కృషికి, సమాజానికి ఆయన అందిస్తున్న సానుకూల సందేశానికి దక్కిన గొప్ప గుర్తింపు అని వారంతా కొనియాడారు. 'లక్ష్యాన్ని వదలకు' అనే కవిత కేవలం ఒక రచనా రూపం కాదని, అది జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొని, తమ లక్ష్యాలను చేరుకోవడానికి నిరంతరం కృషి చేయాల్సిన ఆవశ్యకతను తెలియజేసే ఒక సందేశమని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ పురస్కారం బిర్రు పరమేశ్వర్‌కు మరింత స్ఫూర్తినిచ్చి, భవిష్యత్తులో మరిన్ని గొప్ప రచనలు చేయడానికి దోహదపడుతుందని ఆశిద్దాం.



## మున్నూరుకాపు నూతన కార్యవర్గం ఎన్నిక

### మున్నూరుకాపు సంఘం ఉపాధ్యక్షులుగా యలమందల సాయి

ముదిగొండ మండలం జూన్ 1 వాయిస్ టుడే బీ ముదిగొండ మండలంలో మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో మున్నూరు కాపు సంఘం నూతన కమిటీ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది అనంతరం కాపు సంఘ సభ్యులు మండల అధ్యక్షుడిగా చెరుకూరి ఉపేందర్,ఉపాధ్యక్షులు సాదినేని సత్య నారాయణ, యలమందల సాయి,కార్యదర్శిగా గొట్టెముక్కల ఉపేందర్, జాయింట్ సెక్రటరీ రాయపాటి సతీష్, ట్రెజరరీ వెంపటి రమేష్ ఎన్నికయ్యారు. ఈసీ మహిళలు వెంపటి లక్ష్మి, వంకత్తుల ఉమ, గొట్టె ముక్కల పద్మ, సలహాదారులు పసుపులేటి వెంకటేశ్వర్లు, వెంపటి నాగేశ్వరరావు, మిట్టపల్లి తిరుమలయ్య, వెంపటి ఆదినారాయణ, వెంపటి శ్రీనివాస్, గంట కర్ణాకర్, గొట్టముక్కల పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎన్నికైన సభ్యులు మాట్లాడుతూ...మున్నూరు కాపు సంఘం కోసం నిరంతరం పనిచేస్తామన్నారు. సంఘ అభివృద్ధి కోసం తోడ్పడుతామని వాగ్దానం చేశారు. మా మీద నమ్మకం ఉంచి మమ్మల్ని ఎన్నుకున్నందుకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు అని చెప్పారు.



## ఘనంగా పటేల్ రమేష్ రెడ్డి జన్మదిన వేడుకలు

### యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు ఫారూక్ ఆధ్వర్యంలో అన్నదానం

సూర్యాపేట : రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి జన్మదిన వేడుకలను ఆదివారం జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో భాగంగా కొత్త బస్టాండ్ ఫ్లై ఓవర్ వద్ద యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు, 36వ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ ఫారూక్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్ మాట్లాడుతూ సూర్యాపేట నియోజకవర్గ వ్యాప్తంగా పండుగ వాతావరణంలో రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజాసేవ చేస్తూ ప్రజల మన్ననలు పొందిన నాయకులు రమేష్ రెడ్డి అని కొనియాడారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు. అంతకుముందు యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు, 36వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ ఫారూక్ మాట్లాడుతూ పటేల్ రమేష్ రెడ్డి జన్మదిన వేడుకలలో భాగంగా పలు చోట్ల అన్నదానం, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ, రక్తదాన శిబిరం నిర్వహించినట్లు తెలిపారు. ప్రజా నాయకుడైన పటేల్ రమేష్ రెడ్డి మరిన్ని ఉన్నత స్థాయి పదవులు పొంది ఎదగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫిరోజ్, షారుక్, సమీర్, మధు, సిద్దు,శ్రీను, అల్తాఫ్, మజుద్,నసీర్, మల్లేష్, సాధిక్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే జూన్ 1: ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు మే/జూన్ 2025 గాను ప్రయోగ పరీక్షలు ప్రాక్టికల్ ఎగ్జామ్స్ జనరల్ ఒకేషనల్ కు గాను ఈనెల మూడవ తారీకు నుండి జిల్లాలో ఉన్న అన్ని కళాశాలల విద్యార్థులకు ప్రభుత్వ జూనియర్ కళాశాల కొత్తగూడెం నందు రోజుకు రెండు దఫాలుగా అనగా ఉదయం 9 నుండి మధ్యాహ్నం 12:00 వరకు మరియు మధ్యాహ్నం 02.00 గంటల నుండి సాయంత్రం 05.00 గంటల వరకు (నాలుగు రోజులు) నిర్వహించడం జరుగుతుంది. కనుక ప్రయోగ పరీక్షల కోసం పరీక్ష ఫీజు చెల్లించినటువంటి విద్యార్థులకు తెలియజేయునది ఏమనగా మీ కళాశాల లాగిన్ లో ప్రయోగ పరీక్షల యొక్క హాల్ టికెట్లు పొందుపరచడం జరిగింది అందులో ఉన్న టైం టేబుల్ ప్రకారం మీరు ప్రభుత్వ జూనియర్ కళాశాల కొత్తగూడెం వద్ద ప్రయోగ పరీక్షలు హాజరు కావాలని తెలియజేయడమైనది.

